మనం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16



దిష్టిబొమ్మలా... సిగ్నల్స్?

ప్రజల సొమ్ము దుర్వినియోగం

- ఇష్టానుసారంగా అపరద రుసుములు
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

జిల్లాకేంద్రంలో లక్షలాది రూపాయాల వ్యయంతో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ బొడ్రాయిని తలపించేలా దర్శనమిస్తున్నాయి. నూతనంగా జిల్లాగా సూర్యాపేట ఆవిర్భావించడంతో పలు కూడళల్లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్‌ను అదుపుచేసే ప్రయత్నంలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో పురపాలక సంఘం వారు రూ. 20లక్షల నిధులను వీటి కోసం వెచ్చించారు. ఎంతో అట్టహాసంగా కొత్తబస్టాండ్, శంకర్‌విలాస్‌సెంటర్, కోర్టు కూడల్లలో ఏర్పాటుచేసిన విషయం విధితమే.

2లో

భానుపురి, మనంన్యూస్ :



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

– నీటిపారుదల ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎస్‌కె. జోషి

సూర్యాపేట, మనం ప్రతినిధిః రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలిని నీటిపారుదల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జోషి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌తో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదలచేసేందుకు సిద్దంగా ఉందన్నారు. అధికారుల వచ్చే మార్చి వరకు ప్రాజెక్టులకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాధనను రెండురోజుల్లో తమ కార్యాలయానికి పంపించాలని సూచించారు. అదే విధంగా అన్ని జిల్లాల సంబంధిత ప్రాజెక్టుల వివరాలను నీటిపారుదల శాఖ రూపొందించిన ప్రత్యేక మిగతా 2లో...



● సహకార బ్యాంకు

సహకార ఎన్నికలకు గ్రహణం !

వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే..?

అన్నదాతలకు అండగా నిలిచే వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలకు గ్రహణం పట్టింది. ఉమ్మడి జిల్లాలైన సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలునూతనంగా ఏర్పడిన కొత్త జిల్లాల పరిధి సహకార సంఘాల పునఃవ్యవస్థీకరణ చేసిన తర్వాతే టిపిసిఎస్‌లు, డిసిసిబిల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక వనరుల లభ్యత దృష్ట్యా అన్ని కొత్త జిల్లాలకు ఒక్కో డిసిసిబి ఏర్పాటు కాకపోవచ్చని తెలుస్తోంది. ఇవన్నీ జరగడానికి మరో 6 నెలల సమయం పట్టవచ్చని సర్కారు భావిస్తోంది. ఇప్పటికే నల్లగొండ ఉమ్మడి డిసిసిబిలో అనేక కుంభకోణాలు జరగడంతో పాలన బష్టుపట్టిందని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్య కార్యనిర్వహణ అధికారి 2 నెలలుగా కార్యాలయానికి రాకపోవడం గమనార్హం.

- జనవరి 31తో ముగియనున్న గడువు
- ప్రత్యేక అధికారులను నియమించే అవకాశం
- సమగ్ర సహకార చట్టం రూపకల్పనకు సర్కారు కసరత్తు
- సంఘాల పున ః వ్యవస్థీకరణ తర్వాతే ఎన్నికలు

నల్లగొండ/మనం ప్రతినిధి

కొత్త జిల్లాల పరిధి ప్రకారం సంఘాల ఆస్తులు, హక్కులను పునఃవ్యవస్థీకరించే దిశగా కార్యచరణ రూపొందిస్నున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేధికలు అందగానే సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. అయితే ఈనెల 31తోనే ప్రస్తుతం ఉన్న సంఘాల కాలపరిమితి ముగియనుంది. తాత్కాలిక ఏర్పాట్ల పై సర్కారు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వ్యవసాయ సహకార సంఘాలకు ఇప్పట్లో ఎన్నికలు జరిగే దాఖలాలు కనిపించడం లేదు. ఈనెల 31తో ప్రస్తుతం టిపిసిఎస్‌లు, డిసిసిబిల కాలపరిమితి ముగియనుంది. ఇప్పటి వరకు రైతులకు అనేక సేవలు అందించిన సంఘాలన్ని ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో 2013లో ఎన్నికైనవే. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఎస్‌కావ్ ఆవిర్భవించింది. దీని షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ గత ఏడాది జూన్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కాగా రిజర్వ్‌బ్యాంక్ (ఆర్‌విఐ) అనుమతి పొంది సహకార సంఘాలను పునఃవ్యవస్థీకరించాలని సర్కార్ యోచిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే మరో 6 నెలలు పట్టవచ్చని తెలుస్తోంది. అన్నదాతలకు అర్థికంగా బాసటగా నిలుస్తుంటాయి. రైతు సహకార సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వాటి పరిధిల్లో అందిస్తున్న సేవలు తెలిసిందే. కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో వాటి ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రైతుల ప్రయోజనాలను పరిరక్షించేలా డిపాజిటర్‌లకు భరోసా కల్పించేలా నిబంధనలను మరింత పటిష్టం చేయాలని సీఎం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే మిగతా 2లో...

'సహకార' ఎన్నికలకు గ్రహణం !

మొదటిపేజీ తరువాయి...

శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్ర సహకార చట్టాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ జరగాలంటే అంతకంటే ముందుగా సహకార సంఘాల పునఃవ్యవస్థీకరణకు ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటోంది. ఇది జరగాలంటే ఆర్‌బిఐ అనుమతి పొంది ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలను రద్దు చేయాలి. దీనికి మరింత సమయం పట్టవచ్చు. ఈ నేపథ్యంలో సహకార సంఘాలకు నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 112 టిఏసిఎస్‌లు, ఒక డిసిసిబి ఉన్నట్లు సమాచారం. వ్యవసాయ సహకార సంఘాల నూతన చట్టం ఆమోదం పొందే వరకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించే అవకాశం ఉంది. కొత్త జిల్లాల పరిధి ప్రకారం సంఘాల ఆస్తులు, హక్కులను పునఃవ్యవస్థీకరణ దిశగా కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికలు అందగానే సహకార సంఘాల ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తోంది.

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి...

నమూనాలతో సిద్ధంచేసి పంపించాలని తెలిపారు. భూసేకరణ కింద భూనిర్వాసితులకు పరిహారం బాధితులకు వెంటనే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ కింద 102.02ఎకరాలు చేశామని వాటిలో 94.19ఎకరాలకు పరిహారం అందించామన్నారు. మిగిలిన 7.22ఎకరాలకు సంబంధించిన పరిహారం బాధితులకు త్వరలో అందించేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి, కోదాడ ఆర్డీవో భిక్షునాయక్, ఏవో ప్రద్యుమ్నా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5 నుండి క్రికెట్ టోర్నమెంట్

తుంగతుర్తి, జనవరి02మనం న్యూస్ : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో మొదాల శేఖర్‌యాదవ్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 5నుండి నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ గగ్గోళ్ల బాలరాజు, మొదాల పరమేష్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడాలలో పాల్గొను క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ. 250 చెల్లించాలన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 8116, ద్వితీయ బహుమతి రూ. 5116లతో పాటు షీల్డ్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు 9618267854, 9618305746 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉపధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ, జనవరి 2 మనం న్యూస్: వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2018 క్యాలెండర్‌ను సిపియుఎస్ మండల అధ్యక్షుడు మైసోళ్ల కిరణ్‌కుమార్ అధ్యక్షతన స్థానిక సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, ఎంపీడీఓ విజయనాయక్, ఎంఈఓ విజయరావు, డిఆర్ఎఫ్ గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఈఓపిఆర్‌డి పద్మావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బంగారపు లింగస్వామిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నాయకుల చిత్రాలు రంగు రంగులతో వారి వారి జన్మదినాలను గుర్తు చేస్తూ ఆయా మాసాలలో ముద్రించడం అభినందనీయమని వారన్నారు. టిపియుఎస్ ఉపాధ్యాయ విలువలతో కూడిన విద్యను, జాతీయ బావాలను, దేశభక్తిని అందించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపియుఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మహిళ కన్వీనర్ నిర్మల, కుమారస్వామి, సత్తయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీధర్, బిక్షమయ్య, రమేష్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మలా... సిగ్నల్స్ ?

- ప్రజల సొమ్ము దుర్వినియోగం




దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్న సిగ్నల్స్

భానుపురి, జనవరి 2, మనంన్యూస్ : కొన్ని రోజులు వరకు పట్టణ ప్రజలకు కూడా కొత్తదనంతో ఉండడంతో నెమ్మదిగా అలవాటు పడ్డారు. కాగా గత అరవై సంవత్సరాల క్రితం 50,30ఫీట్ల వెడ ల్పు గల రహదారుల ఇరువైపుల ఇండ్ల నిర్మాణాలు జరగడంతో రోడ్లు కాస్తా ఇరుకుగా ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. ఈ క్రమంలో పోలీస్ యంత్రాంగం ఇరువైపుల రహదారి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయడంతో నడుచుకుంటు వెళ్లే వారికి పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కోర్టు, శంకర్‌విలాస్ సెంటర్‌లల్లో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌లను భారీ వాహనాలు ఢీకొట్టడంతో అవి నేలకు వరిగి పోయ్యాయి. ప్రధానంగా కోర్టు చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన ట్రాఫిక్ స్తంభాన్ని ఒకేదానిని రెండు సార్లు ఢీకొట్టడంతో దాని నామరూపం లేకుండా చేశారు. కానీ పోలీసులు మాత్రం అతనిపై చర్యలు తీసుకోకుండా, నష్టపరిహారం వసూళ్ల చేయకుండా, కేసు నమోదుచేయకుండా వదలిపెట్టారనే విమర్శలు ఉన్నాయి. పురపాలక సంఘం వారు ప్రజల సొమ్ముతో శంకర్‌విలాస్ సెంటర్, కోర్టు చౌరస్తా వద్ద రూ10లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ నేలకు వరిగాయి. పోలీసులు కూడా వీటిని మరమ్మత్తులు చేయించుకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు బహిరంగంగానే నెలకొన్నాయి. దీనిపై వెంటనే పోలీసులు స్పందించి స్థానిక మంత్రితో చర్చించి మరమ్మతులు చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మంత్రాల నెపంతో వృద్ధుడిపై గ్రామస్థుల దాడి

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ రమేష్



బాధితుడు చిత్రాల మల్లయ్య



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ రమేష్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మమత

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్ : సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినప్పటికి ప్రజల్లో మాత్రం మూఢనమ్మకాలు విడవడం లేదు. ఒక వైపు జన విజ్ఞానవేదిక సభ్యులు చేతబడి, బాణామతి లేవని, ఇటువంటి మూఢనమ్మకాలు ప్రజలు నమ్మవద్దని అవగాహన కల్పిస్తూంటే మరో వైపు ప్రజల్లో మాత్రం చైతన్యం కలగడం లేదు. ఇప్పటికి మంత్రాల నెపంతో అమాయక ప్రజల పై దాడులు చేస్తున్నారు. చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చేతబడి చేస్తున్నాడనే నెపంతో ఓ వృద్ధుడి పైగ్రామస్థులు దాడి చేశారు. వివరాల ప్రకారం.. తంగడపల్లి గ్రామానికి చెందిన చిత్రాల మల్లయ్య(80), చిత్రాల సురేష్(19)లు తాత మనవళ్లు. సురేష్ సోమవారం రాత్రి తమ ఇంటి పక్కన ఉన్న వారి వస్త్రాలను దొంగతనంగా తీసుకొచ్చి ఇంట్లో కత్తిరిస్తుండగా పలువురు గమనించారు. మంత్రాలు చేస్తున్నావా అని ప్రశ్నిస్తూ సురేష్ పై దాడి చేయగా తన తాత మల్లయ్య తీసుకొని రామన్నాడని, తనకేమి తెలియదని తెలిపాడు. దీంతో గ్రామస్థులు వృద్ధుడి పై దాడి చేశారు. వృద్ధుడిని స్తంభానికి కట్టివేశారు. మల్లయ్య చేస్తున్నా మంత్రాలతోనే గ్రామంలో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారని, పశువులు మృత్యువాత పడుతున్నాయని ఆరోపించారు. గ్రామంలో సురేష్ రాత్రి 11గంటల సమయంలో నగ్నంగా తిరుగుతున్నాడని, మల్లయ్య, సురేష్‌లు గ్రామంలో చేతబడి చేస్తున్నారని ఆరోపిస్తూ వారి పై దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఏసీపీ శ్రీరామోజు రమేష్ ఆధ్వర్యంలో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న గ్రామస్థులను పోలీసులు చెదరగొట్టారు. చేతబడులు, బాణామతి లేవని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు చిల్లా సాయిలు, నవీన్ బాబు, మల్లేశ్వరి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మమత, సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరచారిలు ఉన్నారు.



గ్రామస్థులను సముదాయిస్తున్న సీఐ నవీన్ కుమార్

రాజగోపాల్‌రెడ్డి మతిభ్రమించిన మాటలు మానుకోవాలి

వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వలిగొండ, జనవరి 2 మనం న్యూస్ : ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భువనగిరి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పై మతిభ్రమించిన ఆరోపణలు చేయడం మానుకోవాలని వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం వలిగొండలో వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి భువనగిరి నియోజక వర్గ ఇన్‌చార్జీ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామకం ఒప్పుకోనని భువనగిరి ప్రెస్‌మీట్‌లో వాఖ్యలు చేయడం మంచిది కాదని వారన్నారు. అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ దిగ్విజయ్‌సింగ్ ఆదేశాల మేరకు అనిల్‌కుమార్ రెడ్డిని నియోజక వర్గ ఇన్‌చార్జీగా నియామకం చేశారని అప్పటి నుండి పార్టీ ఆదేశాల మేరకు పదవిని చేపట్టి నియోజక వర్గ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తుంటే రాజగోపాల్‌రెడ్డి ఓర్వలేక అనుచిత వాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని దీనిని వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు. నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భరిలో అనిల్‌కుమార్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఇద్దరు పోటీలో ఉండగా అప్పట్లో రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి అనిల్ కుమార్‌రెడ్డిని సముదాయిస్తూ ఈ నియోజక వర్గ ఇన్‌చార్జీని నియమించడం జరిగిందని వారన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బస్సుయాత్ర కన్న ముందు నుండే గత 16 ఏండ్ల నుండి ఉమ్మడి జిల్లాలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాడన్నారు. ఇన్ని ఏండ్లుగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందిన తమ నాయకుడు అనిల్ కుమార్‌రెడ్డి పై ఇష్టమొచ్చినట్లు అణుచిత వాఖ్యలు చేయడం మంచిది కాదని ఇప్పటికైన ఈ వాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు. అదేవిధంగా రాజగోపాల్‌రెడ్డి చేసిన వాఖ్యలపై అధిష్టానం తక్షణమే స్పందించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు జానకి రాములు, మాజీ సర్పంచ్ దైవాదీనం, వెలువర్తి ఉప సర్పంచ్ స్వామి, వర్కట్‌పల్లి, వెలువర్తి గ్రామ అధ్యక్షులు గిరి, గంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జూకంటి నర్సింహ్మ, నాయకులు బోళ్ల శ్రీను, వెంకటేశం, లక్ష్మీ నర్సు, నరేందర్‌రెడ్డి, కొండూరు సాయి, బత్తిని లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తిని నగేష్, ప్రవీణ్, మారగోని నర్సింహ్మ, రాములు, భగవంత్‌రెడ్డి, గోపాల్, దుర్గయ్య పాల్గొన్నారు.

టిఆర్‌యస్‌ది మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదు

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు

తిరుమలగిరి, జనవరి 02, మనం న్యూస్ : టిఆర్‌యస్‌ది మాటల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్త త స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను గత మూడు సంవత్సరాలుగా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, ఇంటికో ఉద్యోగం వంటి అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. శ్రీరాం సాగర్ కాలువ ద్వారా నీరందిస్తానని చెప్పి నేటి వరకు కూడా నీళ్ల వదల లేదని ఆరోపించారు. రైతులెవ్వరూ 24 గంటల విద్యుత్ అడగలేదని, నికరమైన 12 గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని తెలిపారు. 24 గంటల విద్యుత్ ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి రానున్న రోజుల్లో త్రాగునీటికి కూడా సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేసిఆర్‌కి ప్రజల పట్ల ఏమైనా మమకారం ఉంటే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న ములకలపల్లి రాములు

ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడెం లింగయ్య, బీం రెడ్డి మల్లారెడ్డి, కడారి లింగయ్య, సత్యనారాయణ రెడ్డి, ఎర్ర గణేష్, మిడతపల్లి లక్ష్మి, వాసిరెడ్డి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యస్‌సి,యస్‌టి కమిషన్ సభ్యునిగా ఎన్నికైన సుంకపాక దేవయ్యకు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రేటర్ హైద్రాబాద్ ఇంచార్జి కొంగరి శంకర్

అడ్డగూడూరు జనవరి 02, మనంన్యూస్ : టిఎమ్మార్పిఎస్ జాతీయ అధ్యక్షులు సుంకపాక దేవయ్యమాదిగ యస్‌సి,యస్‌టి కమిషన్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా గ్రేటర్ హైద్రాబాద్ ఇంచార్జి కొంగరి శంకర్ దేవయ్యకు తన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కొంగరి శంకర్ మాట్లాడుతూ దేవయ్య గ్రామ స్థాయి నుండి జాతీయస్థాయికి నేడు యస్‌సి,యస్‌టి కమిషన్ సభ్యునిగా ఎన్నికైనాడని ఈ ఎన్నికకు ముఖ్య కారణం తన అలుపెరుగని పోరాటమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో విధ్యార్థి విభాగం నాయకులు వరిగడ్డి చందు,రమేష్,తిరుమలేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.అడ్డగూడూరు మండలంలోయస్‌సి,యస్‌టి కమిషన్ సభ్యునిగా ఎన్నికైన సుంకపాక దేవయ్యకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధానకార్యదర్శి బాలెంల పరుశరాములుఅడ్డగూఐడూరు మండల కేంద్రంలో యస్‌సి,యస్‌టి కమిషన్ సభ్యునిగా ఎన్నికైన సుంకపాక దేవయ్యకు శుభాకాంక్షలు తెలిపిన టిఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బాలెంల పరుశరాములు దేవయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు బాలెంల జనార్ధన్ తదితరులు ఉన్నారు.

చెక్కులు అందచేసిన మార్కెట్ ఛైర్మన్



లబ్ధిదారులకు చెక్కులు అందచేస్తున్న చిప్పలపల్లి మహేంద్రనాథ్

అడ్డగూడూరు జనవరి 02, మనంన్యూస్ : అడ్డగూడూరు మండల పరిధిలోని డి రేపాక గ్రామంలో మంగళవారం రోజున వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంగళవారం మొదటి విడతగా రూ.6000 వేల చెక్కులను మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అనంతరం మహేంద్రనాథ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.హరిత హారంలో నాటిన ప్రతి మొక్కలను మనం పరి రక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడివో వెంకటనర్సయ్య,ఎపివో కరుణాకర్,సర్పంచ్ సూరారం ఎల్లమ్మ,చిప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ పరికరాలు పంపిణీ



రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ పరికరాలు పంఫిణీ చేస్తున్న దృశ్యం

అడ్డగూడూరు జనవరి 02, మనంన్యూస్ : మండల కేంద్రంలో మంగళ వారం రోజున అడ్డగూడూరులోని తహసీల్ధార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్ధార్ లాయక్‌అలీ రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ పరికరాలు పంఫిణీ చేశారు. అనంతరం డిప్యూటి తహసీల్ధార్ లాయక్‌అలీ మాట్లాడుతూ ఈ బయోమెట్రిక్ పరికరాల వలన అక్రమాలను అరికట్టవచ్చని కార్డు దారునికి రేషన్ సరుకు ఎంత ఇవ్వాలో ఖచ్చితంగా ఈబయోమెట్రిక్ కార్డు దారునికి చెందుతుందని అన్నారు.ఆ కార్యక్రమంలో విఆర్‌వో సత్యనారాయణ,విఆర్‌ఎలు మేకల యాదగిరి,వరిగడ్డి పూలమ్మ,రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గంగేశ్వర్,డీలర్లు ఏర్పూల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

జనవరి 2 మనం న్యూస్‌కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌లో టిప్పర్ అదుపుతప్పి బైక్‌ను డీ కొన్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది పెట్రోలు కోసం బంక్‌లోకి వస్తున్న పల్సర్ బైక్‌పైకి టిప్పర్ దూసుకెళ్లడంతో బైక్ సుజ్జసుజైంది దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు పక్కకు దూకడంతో ప్రమాదం తప్పినట్లైంది. యువకులు ఏమాత్రం అప్రసమత్తంగా లేకున్నా ప్రమాదం చోటు చేసుకునేదని స్థానికులు పేర్కొంటున్నారు.

ఈనెల 5 నుంచి రెడ్డిగూడెం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

మద్దిరాల, జనవరి02మనం న్యూస్ : ఈనెల 5నుంచి మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో జిల్లాల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్స్ బర్పటి రవీందర్, నాగెల్లి వినోద్, బర్పటి అజయ్‌కుమార్‌లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5నుంచి టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈక్రీడాల్లో పాల్గొన్న వారు 9866355381, 9553667627, 9989579574 ఈనెంబర్లు సంప్రదించాలని కోరారు.

గ్రామజ్యోతి సభ్యులకు శిక్షణ తరగతుల నిర్వహణ

చాడ మంజుల



గ్రామజ్యోతి సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్న చాడ మంజుల

అడ్డగూడూరు జనవరి 02, మనంన్యూస్ : మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో మంగళవారం రోజున చాడ మంజుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు గ్రామజ్యోతి సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహించారు.అనంతరం మంజుల మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలపై అవగాహణ కల్పించారు.వాటిలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుధ్యం,ఆరోగ్యం అంటువ్యాధుల నివారణ,ఫోషణ,నీటి సంరక్షణ,ఇంకుడుగుంతలు,సాంపౌండ్‌ల వినియోగం,గ్రామాల్లో విధ్యత్‌ఆదా,ఎల్‌ఇడి లెట్టు వాడకం,క్రెడిట్ ,డెబిట్ కార్డుల ఉపయోగం మొదలగు వాటివి గ్రామంలోని సమభావన సంఘాల సభ్యులకు,అంగన్‌వాడి టీచర్లకు,ప్రభుత్వ ఉద్యోగులకు,ఆశాకార్యకర్తలకు,స్వచ్ఛంధ సంస్థ సభ్యులకు ,గ్రామంలోని యువకులకు ఈ కార్యక్రమంలపై అవగాహణ కల్పించడం జరిగింది.

టగ్ ఆఫ్ వార్‌కు కేరాఫ్ గాంధీజీ పాఠశాల : ఎర్రగిన్నెల రవీందర్

చండూరు, జనవరి 02, మనం న్యూస్ : నల్లగొండ జిల్లాలో టగ్ ఆఫ్ వార్ ఆటకు కేరాఫ్ అడ్రస్‌గా గాంధీజీ ఇంగ్లీషు మీడియం స్కూల్ మారిందని యంఇఓ ఎర్రగిన్నెల రవీందర్ అన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో గల ఛత్రపతి శివాజీ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున అండర్ 13 విభాగంలో పాఠశాలకు చెందిన కోల బన్ని పాల్గొని జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విద్యార్థి అభినందన సభలో యంఇఓతో పాటు ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పాఠశాల నుండి టగ్ ఆఫ్ వార్ ఆటలో మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసి జాతీయ స్థాయికి అందించడం గర్వకారణమన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికి చదువుతో పాటు క్రీడల్లో కూడ తర్ఫీదునిస్తూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపించడంతో యాజమాన్యంను అభినందించారు. మారుమూల పల్లెటూరులో జన్మించినప్పటికి కోల బన్ని చదువులోనే కాకుండా పాఠశాలలో ఇచ్చిన శిక్షణలో ఆసక్తి కనబర్చి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. బన్ని భవిష్యత్‌లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బన్నిని పలువురు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. బన్నికి ఎప్పటికైనా అన్నివిధాల సహాయం అందించడానికి ట్రస్మా ముందుంటుందని కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డెరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకట్రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న యంఇఓ ఎర్రగిన్నెల రవీందర్

అయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ



జనవరి 2 మనం న్యూస్ కొండమల్లేపల్లి : ప్రాథమిక పాఠశాలలో అయుత ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ సిపిఎస్ మండల అధ్యక్షుడు కొండ్రపల్లి మోహ న్ ఆధ్వర్యంలో జరిగింది. జనవరి 7న గజ్వేల్‌లో జరిగే దీక్షలో పా ల్గొని విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమములో సిపి ఎస్ మండల కార్యదర్శి సంతోష్ కుమార్ ఎల్‌హెచ్ హెయం చీనా ్యగారు పిఆర్‌టియు, ఉటిహె మండల కార్యదర్శులు లోక్యగారు శ్రీరా ములు గారు, రవికుమార్ దామోధర్ చంద్రశేఖర్ శోభరాణి లక్ష్మీ మురళి, ఇందిర ఉపాధ్యాయిని ఉపాధ్యయులు పాల్గోన్నారు.

మార్కెట్ కమిటి ఛైర్మన్‌కు అభినందనలు



మార్కెట్ కమిటి ఛైర్మెను అభినందిస్తున్న గిరిజనులు

సంస్థాన్‌నారాయణపురం,జనవరి 02,మనం న్యూస్: చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మన్ జగ్‌రాం నాయక్ ను మండలలోని మర్రిబాయితండాకు చెందిన గిరిజనులు నూతన సంవత్సరం సందర్బంగా అభినందించారు.గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి మార్కెట్‌కమిటి చెర్మన్ గా ఎంపికయినందుకు అందుకు సహకరించిన ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మన్ జగ్‌రాం నాయక్ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.చెర్మన్‌ను కలిసి అబినందించిన వారిలోమెగావత్‌పాండు ధిన్న,శక్రు,భిక్యా,బిల్యా ,గుడి,లచ్చి,సోమ్లా,తారా,జగ్‌రాం తదితరులున్నారు.

ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం అంజేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం,జనవరి 02,మనం న్యూస్ : కాళి ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని బిజేవెయం ఆద్వర్యంలో మంగళవారం మండల తహసిల్దార్ శ్రీనివాస్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు భర్తి చేస్తామని చెప్పి మా మరిచిందన్నారు.ఉన్న ఉద్యోగాలను పికేసే చర్యలకు పూనుకుంటుదన్నారు .వెంటనే వివిధ శాఖలో కాళిగా వున్న ఉద్యోగాలను భర్తి చేసేందుకు నోటిపికేషన్లు విడుదల చేయాలన్నారు.వినతి పత్రం అందజేశిన వారిలో బిజేవెయం మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, జిల్లా ఉపాధ్యాక్షులు ఆత్మకూరి రాములు, మండల ప్రదాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్‌గౌడ్, నాయకులు గుండు రాజు,జక్కర్తి గణేష్, సుర్వి సురేష్, సోలాపురం తులసిదాస్, సుర్వి నగేష్, సత్తయ్య, గవ్వల అంజి, బద్దుల బాలరాజు, తిరుమలేష్, తదితరులు పాల్గోన్నారు

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుర్చీలు బహుకరణ



కుర్చీలు బహుకరిస్తున్న దృశ్యం

జాజిరెడ్డిగూడెం, జనవరి02మనంన్యూస్ : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామపంచాయతీకి కార్యాలయానికి ముదిరా జ్ సంఘం ఆధ్వర్యంలో కుర్చీలను మంగళవారం బహకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం రాజకీయాలకు అతీ తంగా పనిచేయాలని కోరారు. ఈసందర్భంగా గ్రామస్థులు ముదిరాజ్‌స ంఘం నాయకులను అభినందించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు రామసాని రవీందర్, వజ్జ నాగమ్మ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మర్రి నర్సయ్య, మత్స్యసంఘం ఛైర్మన్ అంకిరెడ్డి వెంకులు, వజ్జ చిన్నవీర య్య, నూకల కిష్టయ్య, కారింగుల శ్రీను, డాక్టర్ ఎ. వెంకన్న, జోగు సెద్దు లు, ఎం. అంజయ్య, కె. సెద్దులు తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ విడత హరితహారంలో టేకు మొక్కలు నాటాలి

జాజిరెడ్డిగూడెం, జనవరి02మనంన్యూస్ : తెలంగాణకు హరితహారం నాల్గో విడత కార్యక్రమంలో లక్ష టేకు మొక్కలు నాటాలని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, ఎంపీడీవో బి. శిరీషలు అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల అర్వపల్లిలోని వననర్సరీలో టేకు మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గోవ విడత హరితహార కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఏపీఓ గుండు వెంకన్న, క్లస్టర్ ఇంజనీర్ వెంకన్న, టీఏలు శేఖర్‌రావు, వీరభద్రాచారి, వనసేవకుడు నోముల పుల్లయ్య , నాయకులు దావుల లింగయ్య, బెర్రబోయిన రామలింగయ్య, ఎఫ్ఏ మల్ల య్య, శ్రీను, నోముల పుశ్ప తదితరులు పాల్గొన్నారు.



ఎనిని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జాజిరెడ్డిగూడెం, జనవరి02మనంన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ టీఎస్) నూతన సంవత్సర డెర్రీ, క్యాలెండర్‌లను ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ మంగళవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఎంఈవో బాలునాయక్, జెల్లా ప్రసాద్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి. మహేష్, సీహెచ్ ధర్మయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి. యల్లయ్య, సీహెచ్. నాగరాజు, సుగుణ, ప్రతాప్, కృష్ణారెడ్డి, అబ్బయ్య, మంజుల, సెద్దులు, యాకలక్ష్మి, సుమతి, అంజలి, ఎస్. శేఖర్, వెస్లీరావు, సురేందర్, శ్రీను, భాస్కర్, యాదగిరి, శ్రీనివాస్, జానకిరాములు, నర్సింగ దుర్గయ్య, గురుప్రసాద్, రమణకుమారి, లక్ష్మారెడ్డి, సంధ్యారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్

విద్యార్థి జన్మదిన వేడుక సందర్భంగా పండ్లు పంపిణీ

జనవరి 2 మనం న్యూస్ : కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొల్‌ముంతల్ పహడ్ గ్రామపంచాయితీ పరిధిలో జోగ్యాతాండ సమీపంలో గల సోలీడర్ తెలంగాణ తెలంగాణ బదిరుల పాఠశాలలో ఈ రోజు సంజీవని ఐ.టి.ఐ కళాశాల విద్యార్థి వాంకుడావత్ రాజశేఖర్ నాయక్ జన్మదిన మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా విద్యార్థులకు కాస్మోటిస్ మరియు పండ్లు పంపిణి వేడుకలు పాఠశాల విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, సంజీవని ట్రస్ట్ జోసఫ్ తంబీ, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీను, రాము, రవి కృష్ణ, సోలీడర్ తెలంగాణ బదిరుల పాఠశాల యాజమాన్యం బాస్కర్ ప్రిన్సిపాల్ సురేష్ చంద్రయ్య, సెద్దైనాయక్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పండ్ల పంపిణీ దృశ్యం

ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్ : ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చౌటుప్పల్ సర్పంచ్ బొంగు లావణ్య జంగయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి పైసమీక్ష నిర్వహించారు. గత మూడు నెలలుగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై నివేదిక చదివి వినిపించారు. సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్య క్రమంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులైన విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, పౌష్టికాహారం, నీటి సదుపాయం, సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీల నిర్మాణం పై చేపట్టాల్సిన చర్యలపై పాలకవర్గ సభ్యుల సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. పాలకవర్గ సభ్యుల సహకారంతో ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ చౌటుప్పల్‌ను ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ది కృష్ణ, ఎండి బాబా షరీఫ్, బత్తుల విప్లవ్ కుమార్, గ్రంధాలయ చెర్మన్ ఉడుగు



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ లావణ్య

మల్లేశం గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గోపగోని లక్ష్మణ్, ఉడుగు రమేష్, గుర్రం శ్రీను, పంచాయతీ కార్యదర్శి జి. నర్సిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశా వర్కర్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

స్రవంతిమానవత్వం సేవలు అభినందనీయం



దుప్పట్లు పంపిణి చేస్తున్న పాల్వాయి స్రవంతి

సంస్థాన్‌నారాయణపురం,జనవరి02,మనంన న్యూస్:మానవత్వం సేవలు అభనందనీయమని కాంగ్రేస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పాల్వాయి శ్రవంతి అన్నారు.మంగళ వారం మండ లకేంద్రంలోని మానవ త్వం సేవా ట్రస్టు ఆద్వర్యంలో నిర్వ్హి వాంచిన దుప్పట్ల పంపి ణి కార్యక్ర మంలో ఆమే మాట్లాడారు.నియోజక వర్గం నుండి పనుల కోసం వలసలు పోయిన కుటు ంబాల తల్లిదండ్రులను ఆదుకు నేం దుకు మానవత్వం సేవా ట్రస్టువారు చేపడుతున్న ఆదరణ కార్యక్రమాలు అభినందనియమ న్నారు.బార్య భర్తలి ద్దరు పనిచేస్తే తప్ప పూట గడువని ఈరోజుల్లొ వలసలు పోయి టన కుటుంబా లు నిస్సాహయ స్థితిలొనే తల్లిదండ్రులను పట్టిం చుకోవడంలేద న్నా రు.ఇట్లాంటి వృద్దులకు మాన వత్వం అండగా ఉండాలన్నారు .అం తకుముం దు తహశీల్దారు కార్యాలయం సమీపంలొ ట్రస్టు వారు ఏర్పాటుచేసిన స్దలంలో పారిజాతం మొక్క ను నాటారు.ట్రస్టు నిర్వా ాకులకు ఎల్లప్పుడు తన సహయ సహకారాలు ఉంటాయన్నారు .తహశీల్దారు రెండెకరాల స్దలం ఇచ్చినట్లయితే తన తండ్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి పేరున స్మార క పార్కు ఏర్పాటు చేయిస్తాన న్నారు.వచ్చే ఆరు నెలల్లో మానవత్వం సేవా ట్రస్టు నిర్వాహకులు గట్టు శంకర్ 6 నెలల్లోనే నారాయణపురంకు కొత్త రూపు తెస్తారన్నా రు. ఈకార్యక్రమంలోట్రస్టు చెర్మన్ గట్టు శంకర్ స్దానిక సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,ఎంపీటిసి వడెపల్లి గొపమ్మ, వార్డు సభ్యులు చిలువేరు శారధ, ఎర్రోల్ల పద్మ కృష్ణ. అందె నరేష్ వివిద పార్టిల నాకులు మందుగుల బాలకృష్ణ, ట్రస్టు సభ్యులు ఎండి రహీంషరీఫ్, రాచకొండ రమేష్‌బాబు, తదితరులున్నారు.

రేషన్ డీలర్లకు ఎలక్ట్రానిక్ కాంటాల అందజేత



ఎలక్ట్రానిక్ కాంటాలను అందజేస్తున్న దృశ్యం

చౌటు ప్పల్, జనవరి 2 మనం న్యూస్ : మండలం లోని రేషన్ డీలర్ లకు మం గళవారం ఎలక్ట్రానిక్ కాంటా లను అందజేశారు. ఈ సందర్భంగా ఇ న్‌చార్జీ తహసీల్దార్ మమత మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అంది ంచే రేషన్ బియ్యం తూకంలో ఎటువంటి అక్రమాలకు చోటు చేసుకో ాడదనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ కాంటాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హరిశ్చంద్రారెడ్డి, వీఆర్వో సైదాసాబ్, రేషన్ డీలర్‌ల సంఘం డివిజన్ అధ్యక్షురాలు సింగిరెడ్డి రజిత శ్రీనివాస్ రెడ్డి, వరగంటి రాజేందర్ గౌడ్, బాలనర్సింహా, కొయ్యడ లింగస్వామి, బోయ మంగమ్మ, వెన్‌రెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాభివృద్ధికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రాములు

చౌటుప్పల్, జనవరి 2 మనం న్యూస్ : ప్రభుత్వ విద్యబలో పేతా నికి ఉపా. ద్యాయులు కృషి చేయాలని చౌటుప్పల్ ఎంఈవో బో నగిరి రాములు అ న్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం పాఠశాల యాజమాన్యం, అభివృద్ధి కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ మాధమిక శిక్ష అభియాన్(ఆర్ఎంఎస్ఏ) పై పాఠశాల యాజమాన్యం, అభివృద్ధి కమిటీ సభ్యులకు, ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఆర్ఎంఎస్ఏ, ఎస్ఎండీసీ పై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె. వెంకట్‌రెడ్డి, ఎస్. రమేష్, ఎం. జమదగ్ని, జి. రమేష్, కె. వేణు గోపాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీ మాస్ పోరమ్ కన్వీనర్ గా రాజు

నిడమనూరు,డిసెంబర్ 2 మనంన్యూస్ : మంగళవారం నిడమనూరు మండల మార్కెట్ యార్డు లో నిర్వహించిన తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆవిర్భావ సభలో మండల కన్వీనర్ గా మరో 35 మందిని కమిటి సభ్యులును ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దళిత గిరిజనుల బడుగు బలహీల వర్గల ఐక్యత కొరకు,అబివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారి న 93 శాతం వున్న ఎస్సీ,ఎస్‌టీ,బీసి,మైనార్టి వారి ఓట్లను వాడుకుంటు న్నారు తప్ప వరి అభివృద్ధికి పాటుపడటంలేదని ఏడు శాతం వున్న అగ్రవ ర్గాలు దేశాన్ని,రాష్ట్రాన్ని పరిపాలిస్తు దేశ సంపద,రాష్ట్ర సంపంద ,రాజ్యధికాం ాన్ని,భూములను,కంపెనీలు,అనుభవిస్తున్నరన్నారు.ఈ కార్యక్రమంలో



చెగొండి రవి యాదవ్,కొండేటి శ్రీను, బోజ్జ శ్రీ ను,కోమండ్ల గుర్వయ్య ,తోటపల్లి బాల నారయణ ,పోలె రవి,పగిళ్ళ క్రిష్ణయ్య ,పెరుమాళ్ళ మట్టయ్య ,నెలపట్ల ఏడుకొం డలు ,ఓర్సు లింగయ్య,గోగుల వెంకన్న,బాలగొని మారయ్య,బొడ్డు లింగయ్య ,చర ణ్ రాజు,పాల్గొన్నారు.

కాంగ్రేస్ గ్రామ కమిటి ఎన్నిక



నూతన కమిటి సభ్యులను సన్మానిస్తున్న పాల్వాయి శ్రవంతి

సంస్దాన్ నారాయణపురం,జనవరి 02,మనం న్యూస్ : మండలంలోని లింగంవారిగూడెం గ్రామంలొ మంగళవా రం కాంగ్రేస్ నూతన కమిటిని ఎన్నుకున్నారు.ఇటీవల చండూ రులో నివ్వహించిన పాల్వాయి గొవర్ధన్‌రెడ్డి సంతాప సభ రోజు టీఆర్ఎస్,సిపిఐ,టిడీపి లకు చెందిన కార్యకర్తలు కాంగ్రేస్ పారి ్టలొ చేరారు.మంగళవారం ఆపార్టి మండల శాఖ అద్యక్షులు గ్రామ శాఖ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు.అద్యక్షులుగా కత్తుల అశొక్,ఉపాద్యక్షులుగా పల్లె రాంరెడ్డి ,ప్రదాన కార్యదర్శిగా కత్తుల సాయిలు,కోశాదికారిగా ముద్దం గుల ఎల్లయ్య,ప్రచార కార్యదర్శిగా కత్తుల గాలయ్య,కుక్కల యాదయ్య,గౌరవ సలహదారులుగా కత్తుల పెద్దసాయిలు,కత్తుల మల్లయ్య,చిట్యాల కృష్ణారెడ్డి,పల్లే కలేందర్‌రెడ్డి,కత్తుల కృష్ణయ్య లను ఎన్నుకున్నారు.వీరికి నియోజక వర్గ ఇంచార్జి పాల్వాయి శ్రవంతి పార్టి కండువాలతొ సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆపార్టి నాయకులు పల్లె జంగారెడ్డి తదితరులున్నారు.

ఐ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన



ఐ న్యూస్ కాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

హాలియా, జనవరి 2, మనం న్యూస్ : హాలియాలోని స్థానిక ఆర్ ఎండ్ బి గెస్ట్ హౌస్‌లో ఐ న్యూస్ 2018 నూతన సంవత్సర కాలెండర్‌ను సాగర్ నియోజకవర్గ తెరాస నాయకుడు గడ్డంపల్లి రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ న్యూస్ రిపోర్టర్ రమావత్ నరేష్ నాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవీందర్



రవీందర్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్ : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన గంగాదేవి రవీందర్ నియమితులయ్యారు. ఈ నెల 1వ తేదిన భువనగిరిలో జరిగిన ఆ సంఘం జిల్లా సమావేశంలో రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రామ్‌గోపాల్‌రెడ్డిలు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ నెల 7వ తేదిన హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్‌లోని లలిత కళాతోరణంలో జరిగే ప్రైవేటు ఉద్యోగుల సంఘం సమావేశానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటేశం, విజయ్‌కుమార్, వీరారెడ్డి, లింగస్వామి, వీరస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

6,7 న జరగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎమ్ఆర్‌పీఎస్ నాయకులు

నిడమనూరు, జనవరి 2 మనంన్యూస్ : ఈ నెల 6,7 న నాగార్జున సాగర్ లో జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని టీఎమ్ఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు లింగాల పెద్దులు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో మంగళవారం 6,7 న జరగనున్న రాజకీయ శిక్షణ తరగతుల వాల్ పోస్టర్ ను అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పులు కుటి ,డప్పు కొట్టే మాదిగలకు నెలకు రూ.నెలకు 2 వేల పింఛను మంజూరు చేయాల ని,పార్లమెంటులో ఎస్సీ వర్గికరణకు బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఈ నెల 3 న కలెక్టరేట్ ఆవరణంలో జరగనున్న దీక్షకు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొండి కత్తి లింగయ్య,నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిశీలకుడు బొజ్జ పుల్లయ్య,నాయకులు జన్నపాల రమేష్,మండల కార్యదర్శి బొజ్జ యేసు నాయకలు,జీవరత్నం,కొమ్ము ఏసు,కొట వెంకటేశ్వర్లు,ఇంద్రపల్లి ఏసు,కొమ్ము కిరణ్, వెన్న,శ్రీను మోగలయ్య,ఇరుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్ : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని చౌటుప్పల్ ఎంపీపీ చిల్కూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తాళ్ల సింగారం గ్రామం వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుడ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం సంజయ్‌బాబు, బ్లాక్ అధ్యక్షులు గుండు మల్లయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరి పరమేష్, తాళ్లసింగారం గ్రామ సర్పంచ్ సుర్వి నర్సింహ, ముమ్మడి నవీన్, క్రికెట్ ఆర్గనైజేషన్ కమిటీ చెరుకు కృష్ణ, నిరేమ్మల అనిల్, నల్లబెల్ల వరుణ్, కె. మణి, ఎం. సతీష్, కె. శ్రీకాంత్, కె. శశికాంత్, బి. సాయి, ఎం. ఉపేందర్, ఎం. సాగర్, జె. శివ, వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలితో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్



నామినేషన్ పత్రం సమర్పిస్తున్న అభ్యార్థి సిద్ధనూరు వెంకటేశ్వర్లు

నిడమనూరు, జనవరి 2 మనంన్యూస్ : మండలంలోని ఎర్రబెల్లి ఉప ఎన్నికలకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల నడుమ బారీ ర్యాలితో అభ్యార్థి సిద్ధనూరు వెంకటేశ్వర్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తుంగ తూర్తి వెంకటా చారికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి నర్సింహ్మ,పీఏసీఎస్ చెర్మెన్ యడవల్లి రంగా శాయి రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యకులు ఉన్నం చిన్న వీరయ్య,కాంగ్రెస్ యూత్ నాయకులు యడవల్లి వలబ్ రెడ్డి,సర్పంచ్ రుద్రాక్షి ముత్తయ్య,ఉన్నం సత్యనారాయణ,అంకతి సత్యం,కుందూరు లక్ష్మారెడ్డి,ముంగి శివమారయ్య,పిల్లి రాజు యాదవ్,మేరెడ్డి వెంకటరమణ,నల్లమోతు వెంకటేశ్వర్లు,కీసరి రాంరెడ్డి ,పగిళ్ళ శ్రీను,గుంటి నరేందర్,పగిళ్ళ శివ,తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్: చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన క్యాలెండర్‌ను మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, దేవాలయ చెర్మన్ జింకల కృష్ణ, ఆలయ నిర్వహణాధికారి చిట్టెడి వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు జొన్నకంటి గోపాల్, కలగోని శ్రీధర్ గౌడ్, నార్లకొండ మాసయ్య, రావర్ల వెంకటేశం, మహంకాళి లక్ష్మయ్య, అత్తాపురం శారద ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ చెర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2018 క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న, ఎంఈవో బోనగిరి రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల అధ్యక్షులు పి. సత్యనారాయణ రెడ్డి,మంజుల,అక్కి నర్సింహ,వెంకట్‌రెడ్డి,రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుముల గ్రామ సభ



గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, నాయకులు

హాలియా, జనవరి 2, మనం న్యూస్ : అనుముల గ్రామం లో ప్రతి మూడు నెలలకోక మారు గ్రామ పంచాయతి పరిధిలో గ్రామ సభను నిర్వహిస్తుంటారు. దానిలో భాగంగా మంగళవా రం అనుముల గ్రామ పంచాయతి ఆవరణంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి పరిధిలో చేసిన పనులప్పై చేయాల్సిన పనులపై తీర్మానాలు చేశారు. ఈ మూడు నెలలో గ్రామ పంచాయతికి వచ్చిన ఆదాయం, ఖర్చు లను తెలియపరచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి, జంగయ్య, ముత్యాలు, కూందురు వెంకట్ రెడ్డి, చింతల చంద్రారెడ్డి, పోదిల కృష్ణ, పాంపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్ : విశ్వకర్మ మనుమయ సంఘం చౌటుప్పల్ పట్టణ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షు నిగా మండలోజు భిక్ష మచారి, అధ్యక్షులుగా శానకొండ రాజుచారి, ప్రధాన కార్యదర్శిగా పోలో జు శ్రీనివాసచారి, కోశాధికారిగా పంతంగి మధనాచారిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం మండల అధ్యక్షులు బోల్లోజు రవి చారి, దేవరకొండ శంకర చారి, ఎర్రోజు బ్రహ్మాచారి, పోలోజు వెంకటరమణచారి, పోలోజు మారయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ యువజన నాయకులు

తిరుమలగిరి సాగర్ జనవరి 02, మనం న్యూస్ : తిరుమలగిరి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో కాంగ్రెస్ యువజన సంఘం ఆద్వర్యంలో జానారెడ్డి తనయుడు రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ పార్లమెంటు యువజన ఉపాధ్యాక్షులు గౌరి రాజారమేష్ పాల్గొని మాట్లాడుతూ యువకులకు అదర్శంగా నిలుస్తూ ప్రజాల అబిమానాని పొందుతున్నరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్జున సాగర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పెంకిస్ పాపిరెడ్డి, పల్స్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, షేక్ జానీమియా, బిక్షంరెడ్డి, పరుశురాం, పరుశురాం, అంజయ్య, రాకేష్, కొండులు, క్రిష్ణయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై అవగాహన

నూతనకల్, జనవరి 2, మనం న్యూస్ : : ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది, ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 0నుండి 5సంవ త్సరాల లోపు పిల్లలందరికి తప్పక పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి తారమ్మ, సూపర్‌వైజర్ పి. జయలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : పట్టణంలో జూనియర్ ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను ములకలపల్లి రాంబాబు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సినిమాలు నిర్మించడం, సమాజానికి ఉపయోగపడే పాత్రలు పోషించడంలో జూనియర్ ఎన్టీఆర్ ముందున్నారు. ఆయన స్పూర్తితో స్థానికంగా కూడా పలు అభివృద్ధి సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో భరతం శ్రీను, రామగోపి, శివ, వెంకీ, వేణు, గోపాల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో గ్రామసభ

వలిగొండ, జనవరి 2 మనం న్యూస్ : వలిగొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ఉపేందర్ బోస్ అధ్యక్షతన గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశం మార్చి 31, 2018 వరకు వలిగొండ మండల కేంద్రంలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయటకు, వలిగొండ పట్టణ పరిధి నుండి మూసివాగు నుండి ఇసుక పరిమీషన్ వలిగొండ ప్రజలకు ఇచ్చుటకు తీర్మానించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఎం.నాగరాజు, వార్డు సభ్యులు నర్సింహ్మా, రాములు, శ్రీరాములు, సత్యనారాయణ, యాదగిరి, మైసయ్య, బిక్షపతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ



మోతె, 01జనవరిమనం న్యూస్ : మండల పరిధిలోని మోతె, సిరికొండ, హుస్సేనాబాద్, విభాళాపురం, రావిపహడ్, లాల్‌తండా, రాఘవ పురం గ్రామాలకు చెందిన అభ్యర్థులకు కార్పొరేషన్ రుణాలకు బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూ చేసినట్లు ఎంపిడీవో వెంకటాచారి తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన అభ్యర్ధులని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యస్‌బిఐ మేనేజర్ సురేంద్రబాబు గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

చౌకధర దుకాణాల డీలర్లకు ఈపాస్ యంత్రాలు

● జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ/మనం ప్రతినిధి:రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ ద్వారా నిర్వహించబడుతున్న చౌక ధర దుఖాణాల ద్వారా పంపిణీ వ్యవస్థను మెరుగు పర్చేందుకుగాను అందరు డీలర్లకు ఈ-పాస్ యం త్రాలను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యా లయ సమావేశ మందిరంలో నల్లగొండ జిల్లా చౌక ధర దుఖాణాల డీలర్లకు ఈ-పాస్ యంత్రాల నిర్వా హణపై ఈ రోజు నుండి 5వ తేదీ వరకు 4రోజుల పాటు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ ని త్యవసర పంపిణీని పారదర్శకంగా నిర్వహించే ందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్క డీలర్‌కు ఒక ఈ- పాస్ యంత్రాన్ని మంజూరీ చేసి వాటిని వినియో గించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు దీని ద్వారా ఖచ్చితంగా లబ్ధిదారునికి నిత్యవసర సరుకులు అందుతాయని, గతంలో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని వాటిని నివారించేందుకే ఈ యంత్రాలను వినియోగం లోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ చౌక ధర దుఖాణానికి ఈ-పాస్ యంత్రాన్ని అందజేస్తున్నట్లు దీని ద్వారా ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదని, ఈ-పాస్ యంత్రాల వినియోగాన్ని డీలర్లు శ్రద్ధగా నేర్చుకోవాలని వచ్చే నెల నుండి మన జిల్లాలో ఈ-పాస్ యంత్రా లను వినియోగించేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు ఈ-పాస్ వినియోగంపై హైదరాబాద్ నుండి వచ్చిన బృందం డెమో ద్వారా సమావేశానికి హాజరైన డీలర్లకు అవగా హన కల్పించారు.

రామోజీ జీఎస్టీ సువిధా సెంటర్ ప్రారంభం

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : పట్టణంలో రామోజీ జీఎస్టీ సువిధాసెంటర్‌ను హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక వ్యాపారస్తులకు జీఎస్టీ ఆఫీసును ప్రారంభించి సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఆఫీసు యొక్క ప్రొఫెయిటర్ లు బి. వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, జాహన్ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరావత్ నవీన్‌నాయక్, తన్నీరు మల్లిఖార్జున్, చిట్యాల అమరనాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ కుంటాసైదులు, గంగసాని యల్లారెడ్డి, భాస్కర్‌నాయక్, ఎం.నగేష్, డి.మట్టపల్లి, మోహన్, బాబురావు, కె.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : పట్టణంలోని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ 1వ వార్డులో పర్యటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన వలన నష్టాలు, ప్లాస్టిక్ నిషేధం, ఇంటింటి చెత్త సేకరణ, పట్టణంలో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియచేయడం జరిగిందన్నారు. స్వచ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ నర్సిం స్థానిక కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, సూర్యనారాయణ, దుర్గ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతుల గోడపత్రికల ఆవిష్కరణ

తుంగతుర్తి, జనవరి02మనం నగ్యూస్ : బలహీన వర్గాల రాజ్యాధికారం కొరకు ఎమ్మార్పీఎస్ టీఎస్ నిరంతరం పని చేస్తుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ సూర్యాపేట జిల్లా అద్యక్షుడు కందుకూరి ప్రవీణ్ అన్నారు. మంగళవారం వ ండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డప్పు, చెప్పు కుట్టే వారికి రూ. 2వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను కలుపుకొని రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార ్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న, రాములు, జానీ, సోమయ్య, కుమార్, నగేష్ పాల్గొన్నారు.

రైతులు సబ్సిడీని వినియోగించుకోవాలి

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : పట్టణంలో వ్యవసాయ శాఖా కార్యాలయంలో రైతులకు సబ్సిడి రూపంలో అందించే 7000లు మె ట్రిక్ టన్నుల జింక్ సల్ఫేటు 21శాతం 10 కిలోలకు రూ.100ల సబ్సిడితో రైతు వాటాగా 10కిలోలు రూ.291కి అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు తమ యొక్క పట్టా పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ అధికారి రాజ్‌గోపాల్ తెలియచేశారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

చిలుకూరు, జనవరి 2, మనం న్యూస్ : మండలకేంద్రంలోని జెర్రిపోతులగూడెంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలికసదుపాయాలు కల్పించి పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎంపిపి బొలిశెట్టి నాగేంద్రబాబు అన్నారు. మంగళవారం మండలపరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ. 2.10లక్షల నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠ శాలలో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరీకి కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో అప్పారావు, ఈవోఆర్డి ఇస్సాక్ హుస్సేన్, సర్పంచ్ రెమిడాల జయసుధ రాజు, ఎంపిటిసి మాతంగి వెంకటరమణ, ఎంఈవో సైదానాయక్, ఎస్ఎంసి చైర్మన్ అనంతుల వెంకటయ్య, శైలజ, నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు,నంద్యాలరాంరెడ్డిపాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి, జనవరి02మనం న్యూస్ : నేడు మండలంలోని గానుగుండ, కర్విరాల గ్రామాలకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానునట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పులుసు వెంకటనారాయణ, రాములుగౌడ్, ఓరుగంటి సత్యనారాయణ, సీతయ్య, జలేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండలో జ్ఞానశిక్షణ తరగతులు

వలిగొండ, జనవరి 2 మనం న్యూస్ః వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పగిళ్ల సతీరెడ్డి ఆధ్వర్యంలో దసైన్స్‌ఆఫ్ స్టిలెనెస్ వారి సౌజన్యంతో 3 రోజుల పాటు నిర్వహించే జ్ఞానశిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం రిలాక్స్ అవనీడీ చైతన్యం విస్మరించండి అనే అంశం పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఇంగ్లీష్ మీడియం, పవిత్రాత్మ ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా కార్యదర్శి పాలకుర్ల వెంకటేశం, గాయత్రి పాఠశాల వైస్ చైర్మన్ పడమటి మురళీధర్ రెడ్డి, పంతం బిక్షపతి, పవిత్రాత్మ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ శిలోమినా, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునుగోడు నుండి పోటీకి అధిష్టానం పక్కా హామీ



విలేకర్లతో మాట్లాడుతున్న పాల్వాయి స్రవంతి

సంస్థాన్ నారాయణపురం,జనవరి 02,మనం న్యూస్ : మునుగోడు నుండి పోటీ చేసేందుకు అదిష్టానం తనకు పక్కా హామి ఇచ్చిందని ఏఐసిసి సభ్యురాలు,నియోజక వర్గ ఇంచార్జి పాల్వాయి స్రవంతి అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని పార్టి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల చండూరు మండలంలో నిర్వహించిన తన తండ్రి పాల్వాయి గోవర్దన్‌రెడ్డి సంతాప సభలోనే అదిష్టానం మునుగోడు నుండి పోటీ చేసేందుకు ప్రకటించిందన్నారు.అదిష్టానం హామిపై పూర్తి నమ్మకం ఉందన్నారు.అదిష్టానం ఎవ్వరికి అవకాశం కల్పించినా పార్టికోసం పనిచేస్తానన్నారు. కాంగ్రేస్ పార్టి ఏ ఒక్కరి పార్టి కాదన్నారు.ఒక వ్యవస్తన్నారు. రాహుల్‌గాంది పార్టి అద్యక్షపదవి చేపట్టడంతో దేశంలొ పార్టి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకోందన్నారు. రాష్ట్రంలో ఉత్తం కుమార్‌రెడ్డి టిపిసిసి అద్యక్షునిగా ఉంటూ సెనికునిలా పార్టిని కార్యకర్తలను రక్షిస్తున్నారన్నారు. కాంగ్రేస్‌కు రానున్నవన్ని మంచి రోజులన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవన్నారు. టీఆర్ఎస్ కట్టించే డబల్‌బెడ్‌రూం ఇండ్లకు ప్రభుత్వం పట్టాలివ్వదన్నారు. ఆక్యూపెన్సి సర్టిఫికట్లు మాత్రమే ఇస్తుదన్నారు. లబ్దిదారులను ఎప్పుడెనా ఖాళీ చేయమనే హక్కు ప్రభుత్వానికి ఉంటుందన్నారు.రేషన్ బియ్యాన్ని ఎత్తివేయాలని చూసిన ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖతతో వెనకు తగ్గిందన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కింద లక్షలాది రూపాయలివ్వగా టిఆర్ఎస్ సిఎం రిలీఫ్ పండ్ పేర వేలల్లొ నిదులిస్తుందన్నారు. అదీ పార్టి జెండా కప్పుకున్నవారికి మాత్రమే ఇస్తుందన్నారు.పేదలకు వెద్యం అందించే ఆసుపత్రులను నిర్వీర్యం చేస్తుందన్నారు. అమెరికా అద్యక్షులు కూతురు వస్తేందంటే వెంటనే రోడ్లలను వేయించి ఎర్ర తివాచీలు పరిచిన ముఖ్యమంత్రి పేద విద్యార్థులు చదువుకునే యునివర్శిటీల్లొ నిర్వహించాల్సిన సెన్సు కాంగ్రేస్‌ను ఇతర ప్రాంతానికి తరలించారని విమర్శించారు.ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన 31 జిల్లాలకు ఇప్పటికి కేంద్రం అనుమతి లేదన్నారు.ఫలితంగా ఉద్యోగాల నోటిఫికేషన్‌లకు 31 జిల్లాలకు కలిపి వేస్తున్నందున కోర్టులు జోక్యం చేసుకుంటుందన్నారు.రాష్ట్రం లో ఆ నలుగురి పాలన కోనసాగుతుందన్నారు.వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ కు తగిన బుద్ది చెప్పాలన్నారు.ఈమె వెంట బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు గుండు మల్లయ్యగౌడ్, కాంగ్రేస్ జిల్లా నాయకులు పాశం సంజయ్‌బాబు, మండల అద్యక్షులు ఎండి నయూంషరీఫ్, సీనియర్ నాయకులు ఈశ్వరెడ్డి, ఎస్కే బడేసాబ్, కే ప్రజ్ఞానాయక్, రత్తిపల్లి యాదయ్య, చిలువేరు శారద తదితరులున్నారు.

ఆలయ కమిటీకి 5 లక్షలు మంజూరు

జడ్పీ ఛైర్మన్ బాలు నాయక్





డిండి మనం న్యూస్ జనవరి 02 : అయ్యప్ప స్వామి కమిటీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకై జడ్పీ నిధుల నుండి అయిదు లక్షల రూయలు మంజూరు చేసినట్లు నల్లగొండ జిల్లా జడ్పీ చెర్మన్ నేనావత్ బాలునాయక్ తెలిపారు. ఆయన మంగళవారం డిండి మండల కేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి మూడు రోజులుగా నిర్వహిస్తున్న అయ్యప్ప మొదటి వారోత్సవాల్లో లో మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు అందుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సన్మానించి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లేష్ , రమేష్ , వెంకటయ్య , సాలయ్య , విష్ణు , ఏ.టీ. కృష్ణ , టీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి, చందంపేట వెస్ చెర్మన్ పాపానాయక్, ఉపసర్పంచ్ పోలం లక్ష్మయ్య , కాశన్న , ఎం.ఏ. ఖలీం, పోషాలు, గోవర్ధనరావు, శ్రీను, రవి. మరికొంత మంది భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఎబి బర్ధన్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

పోరాట యోధుడు ఎబి బర్ధన్ 2వ వర్ధంతి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్ : పోరాట యోధుడు ఎబి.బర్ధన్ ఆశయ సాధనకు పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎబి.బర్ధన్ 2వ వర్ధంతిని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబి.బర్ధన్ భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన గొప్ప నాయకుడని, కార్మిక వర్గ పక్షపాతిగా, కార్మిక వర్గ శ్రేయస్సు కోరుతూ పోరాడిన గొప్ప నాయకుడన్నారు. ఆయన ఆశయ సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలోని దారి దోపిడులకు వ్యతిరేకంగా భూ పంపిణీ కోసం, సోషలిస్టు వ్యవస్థ కోసం ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. ప్రైవేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉన్న శక్తులను ఒక్కొకటి పైకి తెచ్చి ఐక్య ఉద్యమాలు నడుపారన్నారు. తన చివరి కాలం వరకు ప్రజల పక్షాన ఉండి పోరాటాఉల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా దేవేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఎఐపిఎస్‌ఓ నాయకులు జిల్లా యాదయ్య, చేనేత నాయకులు వెంకటయ్య, కురిమిద్ద శ్రీనివాస్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బరిగెల వెంకటేశ్, ఎండి యూసుఫ్, గండమళ్ల విఘ్నేశ్వర్, అక్కులయ్య, దనుంజయ, లెనిన్, పాండరి, నర్సింహ్మా, అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్ : చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాశికంటి లక్ష్మీ నర్సయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పల్లా నర్సింహ్మారెడ్డి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ పబ్బు వీరాస్వామిలు అన్నారు. మంగళవారం యిండెం గోపయ్య అద్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ చేనేత సంఘం అనేక పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాల ద్వారా వృద్దాప్య పింఛన్ సాధించుకోవడం జరిగిందన్నారు. రుణమాఫి చేయించుకోగలిగినా మన తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. చేనేత కార్మికుల రుణాలు అన్ని మాఫీ చేసి తిరిగి వారికి లక్షా రూపాయల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో తెచ్చిన ప్రకారం చేనేతను జౌళిని విడదీసి దానికి కే టాయించిన నిధులు చేనేత కార్మికులకు అందించాలన్నారు. చేనేత కార్మికులకు డబల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలన్నారు. చేనేత పరిశ్రమలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని చేనేత పరిశ్రమ చాలా పురాతనమైనదని దీనికి తగిన నిధులు విడుదల చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి దనుంజయ, రావిరాల గణేష్, చిలువేరు వెంకటేశం, చుక్కయ్య, చేపూరి సత్యనారాయణ, జూలూరి వెంకట్ రాములు త దితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యోగాలు ఇవ్వాలి

● 4 మాసాల వేతనాలు వెంటనే విడుదల చేయాలి ● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్ : ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యోగాలు ఇవ్వాలని, 4 మాసాల వేతానాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లాలో పంచాయతీరాజ్ విభాగములోని ఆర్‌డబ్ల్యూస్ పరిధిలో గత 15 సంవత్సరాల నుండి గ్రామాల్లో నీటి సరఫరా విభాగంలో ప్రజలకు ఫ్లోరైడ్ విముక్తికై చేపట్టిన ప్రభుత్వ పథకంలో వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. తక్కువ వేతనాలతో చాలా కాలం నుండి పని చేస్తూ పిఎఫ్, ఇతర సౌకర్యాలు కలిగి ఉన్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడాన్ని ఆపాలని అర్‌డబ్ల్యూస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూస్, ఎస్‌ఈలను కోరుతూ వారికి వినతిప్రతం అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న సమయంలో వివిద ప్లాంట్లను మూసి వేయడం వలన కార్మికులు వీధిన పడే అవకాశం ఉందని, వారి ఉపాధిని కాపాడుటకు ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరధ పథకములోకి తీసుకొని వారి ఉపాధిని కల్పించాలన్నారు. ప్రస్తుతం 4 మాసాల వేతనాలు 2 కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కె.సైదులు, జిల్లా కార్యదర్శి జంజిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళి, సంజీవరెడ్డి, అంజయ్య, ఆశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

డైరీల పంపిణీ



వార్డులో డైరీని పంపిణీచేస్తున్న జీ.షాపింగ్‌మాల్ అధినేత పావనికృపాకర్

భానుపురి, జనవ రి 2, మనంన్యూస్ : జిల్లాకేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండ్లిలకు, వివిధ శుభ కార్యాలకు కొత్తకొత్త మోడల్స్‌లో వస్త్రాలు అందిస్తున్న జీ. షాపింగ్ మాల్ 2018నూతన డైరీలను మంగళవారం 2వ వార్డులో షాపు యాజమాన్యం పంపిణిచేశారు. ఈ సందర్భంగా పావనికృపాకర్ మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. మంత్రి సహకారంతో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా వార్డు అభివృద్ది కృషిచేస్తామని తెలిపారు.

సిపిఎం సీనియర్ సభ్యులు మట్టోజు విశ్వనాధం మృతి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నల్లగొండ మండలం ఆనంతారం గ్రామ సీనియర్ పార్టీ సభ్యులు మట్టోజు విశ్వనాధం మృతి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి బొల్లు వసంత్ కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలో శ్రీరామ్‌నగర్ కాలనీలో ఆయన ఇంట్లో విశ్వనాధం మృతదేహం పై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ 1988 నుండి 91 వరకు ఆనంతారం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారని, మరణించేంత వరకు పార్టీ సానుభూతి పరునిగా కొనసాగారన్నారు. ఉపాధి కోసం నల్లగొండకు వలసవచ్చి కార్పెంటర్‌గా పనిచేస్తూ స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. మట్టోజు విశ్వనాధం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి నలపరాజు సైదులు, కమిటి సభ్యులు కొండ వెంకన్న, గోలి నర్సింహ్మా, కొండేటి నాగయ్య, జిల్లపల్లి శివయ్య, బకరం నాగరాజు, వారి కుమారులు మట్టోజు శ్రీనివాసచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గా ఆలయంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించడం జరిగింది. నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సిఐ నర్సింహరెడ్డి లు మంగళవారం అన్నదానం చేశారు. శాకంబరి అలంకరణలో భాగంగా అమ్మవారికి కూరగాయలతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జక్కుల వెంకయ్య, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బాసుమంచి గిరిబాబు, కామిశెట్టి కిరణ్‌కుమార్, కోటా సూర్యప్రకాశ్‌రావు, కోటా హరిప్రసాద్, కౌన్సిలర్ రవినాయక్, సత్యనారాయణ, ఆకుల రాము, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శిగా వడ్డెపల్లి కాశిరాం

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్ : తెలంగాణ యువజన సంఘాల సమితి నల్లగొండ జిల్లా కార్యదర్శిగా నల్లగొండ పట్టణం జమ్మలగూడెం ప్రాంతానికి చెందిన వడ్డెపల్లి కాశిరాం, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కరాటే మాస్టర్ నాంపల్లి కనకరావులు నియామకమయ్యారు. మంగళవారం యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ రెడ్డి నియామక ప్రతాలు అందజేసి యువజన సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సంఘం గౌరవ్ సలహాదారులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మందడి రాఘవరెడ్డి మాట్లాడుతూ యువజన సంఘాలు దేశానికి ఎంతో అవసరమన్నారు. తాము యువకునిగా ఉన్నప్పుడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల రామన్నయాదవ్, సురేష్‌రెడ్డి, తిరుమల రాము, నాగార్జున, సత్యనారాయణ, రవికుమార్, లెనిన్, కృష్ణకాంత్, సంతోష్, లింగస్వామి పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో చెరువులను పరిశీలించిన నాయకులు

● సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపాలి... ● టేలాండ్ భూములకు నీరందించాలి : జూలకంటి డిమాండ్



నీరు లేక ఎండిపోయిన రుద్రారం చెరువు



చెరువులో దిగి పరిశీలిస్తున్న జూలకంటి తదితరులు

మిర్యాలగూడ మనం న్యూస్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం రుద్రారం చెర్వు నీరులేక ఎండిపోతుందని, చెరువు క్రింద రెండు వేల ఎకదాల్లో భూమి సాగవుతుండగా, ఇప్పటికి నీరు అందక రెతాంగం నాట్లు వెయ్యలేక పోయారని, వేసిననాట్లు, పంట పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం రెతు సంఘం ఆధ్వర్యంలో చెరువును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. చెరువు క్రింద తొమ్మిది గ్రామాలెన రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేట, శేశవాపురం, రాయినిపాలెం, జాలుబాయితండ, ముల్కలకాల్వ, ఎర్రకాల్వ తండా రెతులు నీరు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రారం చెరువు నింపాలంటె నాగార్జున సాగర్ నీటి ద్వార యాద్గార్‌పల్లి చెరువు నింపి, బాదలాపురం బంధం నుంచి నింపాల్సి ఉంటుందని చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లోని గ్రామాల చెరువులు, కుంటలు కూడా నీరు లేక వెలవెల పోతున్నాయని, కరెంట్ మోటార్ల ద్వారా నీటిని తోడుతున్నారని తెలిపారు. వెంకటనే సాగర్ ఎడమకాల్వ దారా అన్ని మేజర్లకు డిజైన్ డిశ్చార్జి పెంది అధనంగా నీటి విడుదల చేసి కాల్వ చివరి భూములకు కూడ నీరు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై జనవరి 4వ తేదీన ఎన్ఎస్‌పి సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయం ముందు చేపట్టే ధర్నాలో రెతులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని తమ గళాన్ని వినిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.మల్లేష్, రెతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్, పాతకోటి విజయలక్ష్మివెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, లింగయ్య, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను శ్రమదోపిడికి గురిచేస్తున్న ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న మర్ల శ్రీనివాస్

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ : హుజూర్‌నగర్ పరిధిలోని వ్యవసాయ భూములు కరెంటు స్టాటర్లు తీసివేసి రైతుల కుటుంబాలను నిశ్చితంగా వున్న వారికి పనిభారం మోపి సమయపాలనకు భంగం వాటిల్లి రైతులు శ్రమకు గురై నానా పయాసాలకు గురి చేస్తున్న ప్రభుత్వం రైతు కంటిపై కునుకు లేకుండా వేధింపులకు గురి చేస్తూ ప్రతి దానికి కేవలం రైతులను వేధించడం హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ కిసాన్ అధ్యక్షులు మర్ల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కిసాన్ కమిటి అధ్యక్షులు మోదాల లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కిసాన్ ముఖ్యుల సమావేశం జరిగింది. జనవరి 1న ఆత్మీయ సమ్మేళనం వియవంతం చేసిన కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ ఉపాధ్యక్షులు పులిచింతల వెంకటరెడ్డి, శవ అంజయ్యాయాదవ్, ఈగ కిషన్‌రావు, ముశం సత్యనారాయణ, సాముల ఉపేందర్‌రెడ్డి, బొమ్మగాని సైదులుగౌడ్, సత్యం, రవి తదితరులు పాల్గొన్నారు.

కాచవారిగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

– పంచాయితీ కార్యదర్శి పిడమర్తి ఇంద్రబాబు



మాట్లాడుతున్న కార్యదర్శి

గరిడేపల్లి, జనవరి2 మనం న్యూస్ : మండల పరిధిలోని కాచవారి గూడెం గ్రామ పంచాయితీలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక (ధిమాటక్) అంశాలపై అవగాహన కార్యక్రమం పై గ్రామ జ్యోతి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి పిడమర్తి ఇంద్రబాబు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం, నీరు పరిరక్షణ, శక్తి పరిరక్షణ, తక్కువ సొమ్ము వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అంగన్‌వాడి ఆశాకార్యకర్తలకు సూచించారు. అదే విధంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడి గ్రామ ప్రగతికి బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, అశోక్, రాంరెడ్డి. అంగన్‌వాడీ లక్ష్మి, ఆశా కార్యకర్త మన్నెమ్మ, సాక్షరభారత్ కో ఆర్డినేటర్ మిద్దే రాకేష్, గ్రామ నాయకులు చెన్న వెంకటయ్య, జనార్ధన్, దొంతగాని రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అక్రమ వెంచర్‌లపై చర్యలు తీసుకోవాలి కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, జనవరి 2 మనంన్యూస్: : చౌటుప్పల్‌లోని అక్రమ వెంచర్‌ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చౌటుప్పల్ ఎంపీపీ చిల్కూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్‌లో అక్రమ వెంచర్‌ల ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అక్రమ వెంచర్‌ల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ వెంచర్లు హెచ్‌ఎండీఏ అనుమతి తీసుకున్న తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని సబ్ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. భవిష్యత్తులో ఎటువంటి అక్రమ వెంచర్‌లు ఏర్పాటు కాకుండ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెస్ ఎంపీపీ కాయితి రమేష్ గౌడ్, ఎంపీటీసీలు బూర్గు కృష్ణారెడ్డి, కొండ యాదగిరి, బాతరాజు అండాలు సత్యం తదితరులు ఉన్నారు.



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
   1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగంలోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
   1) 120 2) 210
   3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
   1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
   2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
   3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
   1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
   2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
   3) ప్రధానమంత్రి
   4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
   1) సభ్యుల్లో 1/4 వంతు
   2) సభ్యుల్లో 1/2
   3) మొత్తం సభ్యులు
   4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
   1) రూ.75 లక్షల వరకు
   2) రూ.1 కోటి వరకు
   3) రూ.3 వరకు
   4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
   1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
   3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్‌ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
    1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
    3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
    1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
    2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
    3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
    4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
    1) రిటర్న్ దాఖలు చేయడం
    2) ఇన్‌వాయిస్ రూపొందించడం
    3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
    4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
    1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
    2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
    3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
    4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
    1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
    1) 1 శాతం 2) 2 శాతం
    3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
    1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
    3) ఎలెక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
    1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
    3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
    1) 2014 - 15 2) 2015-16
    3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
    1) 12 శాతం 2) 13 శాతం
    3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) ఫరీదీబాద్ 2) న్యూఢిల్లీ
    3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
    1) ధరల నియంత్రణ
    2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
    3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
    1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
    2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
    3) జీఎస్టీ కౌన్సిల్
    4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
    1) 10404 2) 14404
    3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
    1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
    3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
    1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
    3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
    1) 126 2) 266
    3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
    1) సెజ్ వ్యవహారాలు
    2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
    3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
    1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
    2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
    3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
    4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
    1) 10 శాతం 2) 90 శాతం
    3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
    1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
    3) ప్రాధాన్యతా డీలర్
    4) హెచ్‌ఎస్‌ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
    1) బీఎన్ 2) యూఐఎన్
    3) యూడీఐ 4) టీఏపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
    1) 3 శాతం 2) 17 శాతం
    3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
    1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
    2) వినియోగదారుల సంక్షేమ నిధి
    3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2;
5) 2; 6) 1; 7) 2; 8) 1;
9) 4; 10) 4; 11) 1; 12) 3;
13) 2; 14) 3; 15) 3; 16) 4;
17) 1; 18) 2; 19) 3; 20) 1;
21) 4; 22) 1; 23) 2; 24) 3;
25) 1; 26) 3; 27) 3; 28) 1;
29) 2; 30) 4; 31) 2; 32) 2;
33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
   1) 2001-10 2) 2011-20
   3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 22 2) మే 22
   3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
   1) యునెస్కో 2) యూఎన్‌ఈపీ
   3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
   1) పశ్చిమ కనుమలు
   2) ఈశాన్య హిమాలయాలు
   3) తూర్పు కనుమలు
   4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
   1) మెక్సికో 2) నైరోబీ
   3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయోడైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
   1) శ్రీలంక 2) వెనెజువెలా
   3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
   1) 46 2) 48
   3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 2) 1994
   3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
   1) చెన్నై 2) బెంగళూరు
   3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (UNEP) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూఢిల్లీ
    3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
    1) గిర్ అడవులు
    2) వేనాడ్ అభయారణ్యం
    3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
    1) ఎకోటైప్ 2) ఎకోటోన్
    3) సిన్‌టైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ (**Eco system**) అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
    1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
    3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
    1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
    3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
    1) జనాభా 2) జీవ మండలం
    3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
    1) ఆకురాల్చే అడవి
    2) వర్షాధార అడవి
    3) గడ్డి నేల
    4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ; 2) 2; 3) 2; 4) 1;
5) 4; 6) 1; 7) 3; 8) 1;
9) 1; 10) 4; 11) 1; 12) 2;
13) 1; 14) 1; 15) 3; 16) 4;
17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World- Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

ఎన్ఎంసీ బిల్లు ప్రవేశపెట్టడం సరికాదు

భానుపురి, జనవరి 2, మనంన్యూస్: ప్రభుత్వం లోక్‌సభలో జాతీయ మెడికల్ కమీషన్ బిల్లును ప్రవేశపెట్టడం సరికాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కోటాచలం అన్నారు. మంగళ వారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కమీషన్‌ను పెట్టడం వల్ల ఇబ్బందులు జరిగే అవకాశం ఉందని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమీషన్ కమిటి వేయ డం వల్ల ఆ కమిటీలో నాన్ డాక్టర్లకు అవకాశం ఉన్నందున భవిష్యత్ మెడికల్ సమ స్యలపై చర్చించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖ రికి నిరసనగా మంగళవారం జిల్లావ్యాప్తంగా వైద్యులు అత్య వసర కేసు లు మినహా వైద్య సేవలను నిలిపివేసి నిరసన వ్యక్తంచేసినట్లు తెలిపారు.

జిల్లా గౌరవ ముఖ్యసలహారుడిగా సుదీర్

భానుపురి, జనవరి 2, మనంన్యూస్: టిఎన్‌సిపిఎస్ఈయు జిల్లా ముఖ్యసలహాదారునిగా పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుదీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మన్నూరు నాగన్న మాట్లాడుతూ 2004సెప్టెంబరు 1నుండి ప్రభుత్వ ఉద్యోగంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధాన ంతో ఎలాంటి భద్రత, భరోసా లేకుండా అనేక ఇబ్బందులకు గురి అవు తున్నారని ప్రభుత్వం నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధా నాన్ని పునరుద్దరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి జి. నర్సింహ్మారావు, జిల్లా కోశాధికారి ప్రసాద్, డిటివో ఉద్యోగులు సురేష్, రమేష్, ఆర్ ఎండ్‌బి ఉద్యోగులు ప్రకాశ్‌బాబు, నజీర్, ఏఈ శిరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అడ్తి అసోసియేషన్ కమిటీ ఎన్నిక



ఇమ్మడి వెంకటేశ్వర్లు

తిరుమలగిరి, జనవరి 02, మనం న్యూస్: తిరుమలగిరి మార్కెట్ కమిటి అడ్తి అసోసి యేషన్ కమిటిని సోమవారం ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులుగా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.నగేష్, కోశాధికారిగా శ్రీని వాస్ రెడ్డి, గౌరవ సలహదారులుగా సత్య నారాయణ, సామ అంజ నేయులు, ఉపాధ్య క్షులుగా బిక్షం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ నియమితులైనట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం

తుర్కపల్లి, జనవరి 2 మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన వెంకట లక్ష్మీ మృతిపట్ల తెలంగాణ ప్రజా రక్షణ కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి 5 వేల రూపాయలు, అదేవిదంగా ఈసీఐఎల్ డిపోకు చెందిన ఆర్టీసి డ్రైవర్ వేణుగోపాల్‌రెడ్డి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడాల చంద్రం, ఆకుల పాపయ్య, శేఖర్, గడ్డమీది యాదగిరి, వెంకటస్వామి, పొడూరు రాములు, సత్యనారాయణ, చింతకింది వెంకటేశ్వర్లు, పరమేష్, ఎండి యాసుబ్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్త ప్రజాతంత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ,జనవరి 02 మనంన్యూస్ : స్థానిక యంయస్ కళాశాలలో దేశభక్త ప్రజాతంత్ర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఇట్టి కార్యక్రమానికి దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమ జిల్లా కార్యదర్శి మొగలిచర్ల అంజయ్య పాల్గొన్ని మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యావన్మంది ప్రజానీకం ఏకతాటి పోరా డాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ ఆవిష్కరణ కార్య క్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందిరి నాగిరెడ్డి,పిడియమ్ జిల్లా నాయకులు చిలివేరు,జయరాజు, ముసలయ్య, సుభాని,కాసయ్య,లచ్చయ్య,నాసర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంతి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:నేడు పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే 187వ జయంతిని నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు చక్రహరి రామరాజు, వైద్యుల సత్యనారాయణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సోదరులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఉచిత రక్తదాన శిబిరం



భానుపురి, జనవరి 2, మనంన్యూస్: తెలంగాణ మలిదశ ఉద్యోమంలో అలుపె రగని పోరాటం చేసిన నాయకుడు దూది మెట్ల బాల రాజు జన్మదినం సందర్భంగా మంగళవారం బిసి జెఎసి, టిఎన్‌జెఎసి జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు ఆధ్వర్యంలో స్థానిక తెలం గాణ తల్లి విగ్రహం వద్ద ఉచిత రక్తదానం శిబిరం నిర్వహించారు. అనంతరం జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్య మంలో చురుకైన పాత్ర పోషి స్తూ వేలమంది ఆంధ్ర ఉద్యో గుల సభలో ఒక్కడే వెళ్లి జైతె లంగాణ అన్ని నినాదం ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియా రు. అదే విధంగా విద్యార్థుల, ప్రజాసమస్యలపై అలుపె రగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబునాయక్, సింగారపు సైదులు, సాయి, పవన్, మహేష్‌గౌడ్, అరుణ్‌కుమార్, రాజు, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇంటిపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

తిరుమలగిరి, జనవరి 02, మనం న్యూస్: ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన నిజాం నిరంకుశ పాలనను తలపిస్తోందని తెలంగాణ ఇంటిపార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు యానా ల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభు త్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ, నిరసన లను నిలిపివేస్తూ అహంకారపూరితంగా వ్యవ హరిస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో సామాజిక తెలంగాణ కోసం తెల ంగాణ ప్రజలు ఐక్యం కావాలని పిలుపు నిచ్చా రు. నిరంకుశ వైఖరి కొనసాగిస్తున్న కేసిఆర్‌ను గద్దె దించాలంటే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు యస్‌కే చాంద్‌పాషా, మస్తాన్, కార్యదర్శి రమేష్, నర్సి ంహస్వామి, మహేష్, బుంగ ప్రశాంత్, యాక య్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడు తున్న నాగరాజు

మునగాల,జనవరి 02మనంన్యూస్ : ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు నాగరాజు మంగళవారం నాడు స్థానిక విలేకర్ల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీలలో ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యో గులుగా లక్షల మంది ఉన్నారని వారందరికి ఉపాధి అవకాశాలు కల్పించుటకు బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపా ధ్యాక్షులుమిట్టగణుల శ్రీను, వీరబాబు, సతీష్, రమేష్,జగన్నాధం,ఆటో శ్రీను తదిత రులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి



గోడపత్రికను రిలీజ్ చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల,జనవరి 02 మనంన్యూస్ : ఈ నెల 6,7 తేదీలలో నాగార్జున సాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చే యాలని టీఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో మున గాల ప్రభుత్వ హాస్పటల్ ఆవరణలో శిక్షణ తరగతుల గోడపత్రికను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భ ంగా మండల అధ్యక్షుడు పి లక్ష్మణ్ మాట్లా డుతూ మాదిగల ఉపకులాల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ప్రవేశపెట్టి చట్టం చేయాలని,అదేవిదంగా డప్పు,చెప్పులు కొట్టే మాదిగలకు 2 వేల రూపాయిల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగర్‌లో జరిగే మాదిగల రాజకీయ శిక్షణ తరగతులు అణగా రిన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా పోరాట పటిమలు,సమకాలిన రాజకీయాలపై అవగాహన కల్పించుటకు ఈ శిక్షణ తరగతులు దోహదం చేస్తానని వారు అన్నారు.ఈ కార్య క్రమంలో యం సుందర్‌రావు,ఆర్ నాగయ్య, యం వెంకటేశ్వర్లు,యం శ్రీను,యస్ వాణి తదితరులు పాల్గొన్నారు.

పదివేల రూపాయిల ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న సింగిల్ విండో ఛైర్మన్ ప్రసాద్

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ : సొసైటి బ్యాంకులుగా సభ్యులుగా ఉండి జీవన కాలంలో అనా రోగ్యంతో మృతి చెందిన బృందా వనపురం గ్రామా నికి చెందిన నోసిన హస్వ మ్మ కుటుంబసభ్యులకు మంగళవారం ఆర్థికంగా పది వేల రూపాయిల సగటున సొసైటి ఛైర్మన్ దేవబత్తిని సురేష్ ప్రసాద్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటి సభ్యులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గోవర్ధన్, నాయకులు బీమయ్య, సతీష్, ప్రసాద్, బాబు,శ్రీనివాస్,నాగరాజు తదితరులు ఉన్నారు.

సీపీఎం సీనియర్ సభ్యులు మట్టోజు విశ్వనాథం మృతి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నల్లగొండ మండలం అనంతారం గ్రామ సీనియర్ పార్టీ సభ్యులు మట్టోజు విశ్వనాథం మృతి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండెంపల్లిసత్తయ్య, మండల కార్యదర్శి బొల్లు వసంత్ కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలో శ్రీరామ్ నగర్ కాలనీలో ఆయన ఇంట్లో విశ్వనాధం మృతదేహం పై ఎర్ర జెండా కప్పి జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ 1988 నుండి 91 వ రకు అనంతారం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారని, మరణించేం త వరకు పార్టీ సానుభూతి పరునిగా కొనసాగారన్నారు. ఉపాధి కోసం నల్లగొండకు వలసవచ్చి కార్పెంటర్‌గా పనిచేస్తూ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. మట్టోజు విశ్వనా ధం కుటుంబ సభ్యులకు పలువురు సానుభూతిని తెలిపారు.

టీఆర్ఎస్వీ అధ్యక్షుడు బాస్కర్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, జనవరి 2 మనం న్యూస్:మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్వీ అధ్యక్షుడు పానుగంటి బాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని పాఠశాలలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీ తళారి శ్రీనివాస్, కోఆప్షన్ మెంబర్ ఎండి యాకుబ్, ఆలయ మార్కెట్ కమిటి డైరెక్టర్ సత్యనారాయణ, నాయకులు కె.నర్సింహులు, వెంకటేష్ యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

4 మాసాల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

❒ ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యోగాలు ఇవ్వాలి

❒ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యోగాలు ఇవ్వాలని, 4 మాసాల వేతానాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపా. ధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లాలో పంచాయతీరాజ్ విభాగములోని ఆర్‌డబ్ల్యూస్ పరిధిలో గత 15 సంవత్సరాల నుండి గ్రామాల్లో నీటి సరఫరా విభాగంలో ప్రజలకు ఫ్లోరైడ్ విముక్తికై చేపట్టిన ప్రభుత్వ పథకంలో వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. తక్కువ వేతనాలతో చాలా కాలం నుండి పనిచేస్తూ పిఎఫ్, ఇతర సౌకర్యాలు కలిగి ఉన్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడాన్ని ఆపాలని అర్‌డబ్ల్యూస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూస్, ఎస్ఈలను కోరుతూ వారికి వినతిప్రతం అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న సమయంలో వివిద ప్లాంట్లను మూసి వేయడం వలన కార్మికులు వీధిన పడే అవకాశం ఉందని, వారి ఉపాధిని కాపాడుటకు ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకములోకి తీసుకొని వారి ఉపాధిని కల్పించాలన్నారు. ప్రస్తుతం 4 మాసాల వేతనాలు 2 కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కె.సైదులు, జిల్లా కార్యదర్శి జంజిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళి, సంజీవరెడ్డి, అంజయ్య, ఆశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసి మండల నాయకులు



ఎమ్మెల్యేతో మండల కాంగ్రేస్ నాయకులు

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ ః హుజుర్‌నగర్‌లో జరిగిన కాంగ్రేస్ ఆత్మీయ సమ్మేళనంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి నడిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు కలిసి మాటాడారు.మండల కేంద్రానికి నిధులు కేటాయించాలని ఆమెను కోరారు.మండల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు దేవబత్తిని వెంకటనర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన వెంట ఉపాధ్యాక్షులు దున్నా శ్రీను,వైస్ ఎంపిపి గుండు పద్మ,శ్రీను,సింగిల్ విండో చైర్మన్ సురేష్ ప్రసాద్,పురుషోత్తం,ఆదిమళ్ల సురేష్, శ్రీనివాసరెడ్డి, లింగరాజు,కత్తి విజయ్,గులాం,పాపయ్య,సుధీర్ తదితరులు ఉన్నారు.

స్పెషల్ ఫండ్ నిదులు గ్రామపంచాయితీలకే చెందాలి



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

కోదాడరూరల్,జనవరి 02 మనంన్యూస్ ఃతెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకై సందర్శనానికి వచ్చినప్పుడుసియం ప్రత్యేక నిధుల నుంచి గ్రామపంచా యితీలకు 15 లక్షలు,తండాలకు 10 లక్షలు,అభివృద్ధికై నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి జీవో నెంబర్ 834/2017 ద్వారా స్పెషల్ డెవల్‌మెంట్ నిధులుమంజూరు చేశారు.నేటికి అట్టి నిధులు గ్రామపంచాయితీలకు రాకపోవటం వలన అభివృద్ధి కుంటుపడిందని,జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్‌కు మంగళవారం నాడు కోదాడ,అనంతగిరిమండలాల, సర్పంచ్‌లు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ ఫండ్ నిదులు పంచాయితీల తీర్మానం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని,లేని యెడల అవి దుర్వినియోగం అయి అభివృద్ధి కుంటుపడతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సంపెట రవి,సుశీల బెంజ్‌మెన్,వి సరోజని,ఎ సైది,పి మరి యమ్మ,బి త్రివేణి,జి పంతుల్ నాయక్,సట్టు సత్యవతి,పి ఉమ,యస్ రవి,పి శ్రీనివాస్‌రావు,జె సుందర్‌రావు,పి పుల్లారెడ్డి,యస్ కోటయ్య,యన్ పద్మ,సివి రామన్,పి భవాని,పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ వర్కర్స్ కూలీల రేట్లు పెంచాలి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:పవర్‌లూమ్ వర్కర్స్ కూలీల రేట్లు పెంచాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుపెండెం రాములు అన్నారు. మంగళవారం పవర్‌లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ హలీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం రాములు, దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ డిసెంబర్ 31 నాటికి కూలిరేట్ల గడువు ముగుస్తుందన్నారు. జాయింట్ సమావేశంలో చర్చలు ఫలించనందున జనవరి 15వ తేది తర్వాత కూడ సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె బాట పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ కార్యదర్శులు నాగరాజు, యోగనందం, నాయకులు గంజి గిరి, సతీష్‌కుమార్, వెంకటేశం, ఎస్‌కె ఇక్బాల్, నాగయ్య పాల్గొన్నారు.

ముగిసిన గ్రామజ్యోతి కమిటీల శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్స్

మునగాల,(జగన్నాధపురం)జనవరి 02 మనంన్యూస్ ఃమునగాల మండల వ్యాప్తంగా గత 20 రోజుల నుండి మండలంలోని 17 గ్రామపంచాయితీలలో గ్రామజ్యోతి కమిటీలకు డిసెంబర్ 11-2017 నుండి జనవరి 02-2018 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా మంగళవారం నాడు జగన్నాదపురం గ్రామ పంచాయితీలోగ్రామజ్యోతి క మిటీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించినారు.జిల్లా రిసోర్స్‌పర్సన్ (టిఓటి) ఆలేటి లక్ష్మీ నారాయణ, జి మురళిక్రిష్ణ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నంటువంటి అన్ని గ్రామాల గ్రామ జ్యోతి కమిటీలకు పారి శుద్ద్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం,నీటి వినియోగం,నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన,మరియు హరితహారము, గ్రామాభివృద్ధిపై కమిటీలకు శిక్ష ణలు ఇచ్చినట్లు వారు తెలిపారు.ఇట్టి శిక్షణలకు ఆయా గ్రామాల గ్రామజ్యోతి కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, యంపిటిసిలు,వార్డు మెంబర్లు, స్వచ్ఛంద సంస్థ,సాక్షారభారతి కోర్డినేటర్‌లు, ఆయా శాఖల అధికారులు,సహాయ సహాకా రాలతో ఇట్టి శిక్షణా కార్యక్రమం విజయవం తంగా ముగిసిందని వారు తెలిపారు. మంగళ వారం నాడు నిర్వహించిన జగన్నా దపురం శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రామ సర్పంచ్ ఎస్‌కె ఖాజాబి పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇవ్వటం వలన గ్రామము అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేస్తాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి ఆదినారాయణ,యస్‌కె సైదా, గౌస్,పరుశురాములు,లక్ష్మయ్య,భాగ్యలక్ష్మి,వెంకన్న,నీల వేణి,వార్డు సభ్యులు, జానిమియా, పద్మ,మల్లయ్య మరియు గ్రామజ్యోతి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు క్యాలేండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ ః తెలంగాణ పిఆర్‌టియు నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యంఆర్‌సి భవనంలో పిఆర్‌టియు క్యాలేండర్,డైరీని ఎంఇఓ సలీమ్‌షరీఫ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు యండి ఖలీన్,అహ్మద్,జిల్లా ఉపాధ్యాక్షులు బత్తిని శ్రీనివాస్,మండల ప్రదానకార్యదర్శి కె గోపిరెడ్డి, పిఆర్ టియు నాయకులు ధనమూర్తి,నాగేశ్వరరావు,మహిళా ఉపాధ్యాయులు సంద్యారాణి, హెచ్‌యం శివకుమారి,పురుషోత్తమ్ రెడ్డి,రమా నాయక్,శ్రీధర్‌రెడ్డి,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు రైతు అధ్యయన యాత్రలు

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:రైతాంగం విషయంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య విధానాలను ఎత్తి చూపుతూ రైతాంగ సమస్యలపై త్వరలో రైతు ఆద్యయన యాత్రలు నిర్వహించనున్నట్లు తెలంగాణ జేఏసీ స్టీలింగ్ కమిటి దర్మార్జున్, ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం జేఏసీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై సమగ్ర ఆద్యయనం చేసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. యాత్రను రైతులు, ప్రజలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కన్వీనర్ గోపాల్‌రెడ్డి, కోకన్వీనర్‌లు శ్రీనివాస్,సైదులు,సురేందర్, ఆంజయ్య, పాపిరెడ్డి, శంకర్, బుచ్చిరెడ్డి, వీరానాయక్, పృద్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు కుట్టే వారికి రూ. 2వేలు పించన్ ఇవ్వాలి



సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్దిరాల, జనవరి02మనం న్యూస్: మండల కేంద్రంలో డప్పు, చెప్పు కుట్టే లబ్దిదారులకు రూ. 2వేల పించన్ ఇవ్వాలని టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చెప్పు, డప్పు పెన్షన్ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటయ్య, పాల్వాయి సుజాత, మాతంగా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట, జనవరి 2 మనంన్యూస్: మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలో టీడీపీ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నీల యాదయ్య మాట్లాడుతూ కార్యకర్తలంతా పార్టీ పునర్నిర్మాణం కోసం శక్తివంచన లేకుండ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షునిగా అగు మల్లయ్య, ఉపాధ్యక్షులుగా వర్కాల లింగయ్య, కార్యదర్శిగా చెల్ల రమేష్, కోశాధికారిగా ధర్మయ్య, సభ్యులుగా పర్వతాలు, సోములు, కోటయ్య, లతీఫ్, సుజాత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీలను నిర్వీర్యం చేసిన కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ : తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ మాయమాటలతో ప్రభుత్వాన్ని నడిపుస్తున్నాడని గ్రామపంచాయితీలకు రావల్సిన నిధులను పూర్తిగా నిర్వీర్యయం చేసి,గ్రామాల అభివృద్ధిని మరిచిపోయారని టిడిపి జిల్లా ప్రదానకార్యదర్శి అనంతుల ఆంజనేయులగౌడ్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.మంగళవారం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు 15 లక్షలు,తండలకు 10 లక్షలు ఇస్తాననిసూర్యాపేట సభలో ఇచ్చిన హామీని మరిచి నేడు కొత్తగా అధికార పార్టీ కార్యకర్తలకు,పార్టీకి ఖర్చు చేస్తాననటం సిగ్గు చేటు అని ఇచ్చిన హామీలను మరిచి ఎన్నికలలో హామీలను దళితులలో 3 ఎకరాలు,దళితులనే ముఖ్యమంత్రి చేస్తారని డబుల్ బెడ్‌రూం ఇళ్లలు,ఉద్యోగాలను మరిచి నేడు ప్రచారఆరుబాటాలు పండగలు,పబ్బాలు తప్ప ఏ ఒక్క హామీని నెరవర్చేక పోగా ప్రజాధనాన్ని వేల కోట్ల రూపాయిలు దోచుకుంటున్నారన్నారు.24 గంటల విద్యుత్ రైతులకు ఉపయోగం లేదని,అది కేవలం రైతులకే బారం తప్ప ఒరిగేది ఏమిలేదని దాని వలన అనేక నష్టాలు వస్తాయిని శాస్త్రవేత్తలు చెప్పుతున్నా కేసీఆర్ మొండిగా వ్యవహరించి, ఆటోమెటిక్ స్టాటర్‌లు పీకిస్తే రాబోయే ఎన్నికలలో ప్రజలే దేశ ప్రభుత్వాన్ని పీకేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టి కార్యదర్శి నూరొద్దిన్,జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు బాణాల నాగరాజు, చంద్రయ్య,వీరన్న,బొల్లం శ్రీను,కిరణ్,డి శ్రీను, ఎల్లయ్య,సైదులు,గౌస్,సీతయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కోదాడ,జనవరి 02మనంన్యూస్ : 30 వేలకు పైగా హిందీ పండితులు టిఆర్‌టి 2017కి అనర్హలు అంటూ ప్రభుత్వం తీసుకొన్ని అణలోచిత నిర్ణయాన్ని వెనిక్కి తీసుకోవాలని మంగళవారం హిందీ పండితులు డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి మరియు డైరెక్టర్ స్కూల్ హెడ్‌కేషన్ మా డిమాండ్‌లను తెలియజేస్తున్నారు. టిఆర్‌టి 2017కి హిందీ పండితులకు అనుమతి ఇవ్వకపోతే 30 వేల మంది నిరుద్యోగులు రోడ్డున పడే అవకాశం ఉందని తెలిపారు.ఎన్నో ఏళ్ల తరబడి డిఎస్సీ కోసం వేచి చూసి కుటుంబాలకు దూరంగా ఉండి ఆయన కోచింగ్ సెంటర్ వేల రూపాయిలు కోచింగ్ తీసుకొన్ని, హిందీ పండితులకు చివరికి ప్రభుత్వ నిర్ణయంతో దిక్కుతోచని స్దితిలో ఉన్నారు.ఈ సమస్యను ఎదుర్కొనేందుకు హిందీ,విద్యన్, మధ్యమ, శారధ,ప్రవీణ్ డిగ్రీలు, హిందీ పండిట్ శిక్షణ పూర్తి చేసిన వారు,మరియు టిఇటి రాసిన విద్యార్థులందరికి బుధవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని టిపియస్ నందు హాజరు కావాలని వారి సర్టిఫికేట్లు మరియు వారి ఫోటోస్ సొంత చిరునామాతో కలిగిన ఆదారాలతో సంప్రదించాలని ఎస్‌కె ఖలీల్‌మియా తెలిపారు.

ఈ-పాస్ యంత్రాలపై డీలర్లకు అవగాహన

- జేసీ సంజీవరెడ్డి



ఈ-పాస్ యంత్రాలను పంపిణిచేస్తున్న జెసి.సంజీవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెసి సంజీవరెడ్డి

భానుపురి, జనవరి 2, మనంన్యూస్ః రాష్ట్ర ప్ర భుత్వం డీలర్లకు నూతనంగా ప్రవేశపెట్టిన ఈ-పాస్ విధానంపై జిల్లాకేంద్రంలోని స్థానిక బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డి. సంజీ వరెడ్డి మాట్లాడుతూ ఈ ఈ-పాస్ విధానం వల్ల ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉంటుందన్నారు. ఈ-పాస్ ఆధార్‌కార్డుకు అనుసందానం చేసి ఉంటుందని తెలిపారు. ఈ ఈ-పాస్ విధానంపై ప్రతి ఒక్క డీలర్ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈకార్య క్రమంలో డిఎస్‌వో అనురాధ, ఏఎస్‌వో మాధవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా గ్రామసభలు



సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న వార్డుమెంబర్లు

నేరేడుచర్ల, జనవరి 2, మనంన్యూస్ః గ్రామపంచాయితీలకు నేరుగా నిధులు వస్తున్నప్పటికి పేద, మద్యతరగతి ప్రజలు నివసించే ఏరియాల్లో మౌలిక వసతులు అయిన డ్రైనేజి వ్యవస్థ, కల్వర్టుల నిర్మాణం, సిసిరోడ్లు, మంచి నీటి నల్లాలు ఏర్పాటుచేయడంలో వివక్ష నెలకొని ఉంటుందని రాజకీయ పలుకుబడి ఉన్నవారికే పనులు అవుతున్నాయని పలువురు గ్రామసభలో ఆరోపించారు. నేరేడుచర్ల గ్రామపంచాయితీలో సర్పంచ్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ మొక్కుబడిగా నిర్వహించారు. కొత్త పెట్టిన ప్లాట్‌లల్లో ఒకటి, రెండు నిర్మించుకున్న వారికి సైతం సిమెంట్‌రోడ్లు వారి మొపును పొందు తున్నారని ఊరుపుట్టిన నాటినుండి ఉన్న రోడ్లకు సిసిరోడ్లు నోచుకోక పోవడం పాలకుల వివక్షకు కారణమని పలువురు వాపో య్యారు. నూతన ఓటర్లు నమోదు చేసుకోవాలంటే మీసేవ దగ్గరకు వెళ్లే డబ్బులు అవుతున్నాయని గ్రామపంచాయితీ వారే చాటింపు వేస్తే కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని వార్డు మెంబర్ హాఫీజ్ అన్నారు. శ్రీనివాస దియోటర్ బజార్‌లో సిసిరోడ్డు నిర్మించి డ్రైనేజి వ్యవస్థను బాగుచేయాలని వార్డు మెంబర్లు యాదగిరి, చంద్రయ్య గౌడ్, వీరయ్యగౌడ్ తదితరులు సర్పంచ్‌కి వినతిపత్రం అందజేశారు. గ్రామ సమస్యలపై వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు లేకుండా పనులు చేస్తామని సర్పంచ్ శ్రీనునాయక్ అన్నారు.

రాష్ట్ర సీనియర్ సీటీజన్ జాయింట్ కన్వీనర్‌గా బట్టి కృష్ణమూర్తి



బట్టి కృష్ణమూర్తి

రామన్నపేట, జనవరి 2 మనంన్యూస్: బీజేపీ రాష్ట్ర సీనియర్ సిటిజన్ జాయింట్ కన్వీనర్‌గా బట్టి కృష్ణమూర్తి నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీ కోసం కృషి చేశారని ఆయనకు సేవలను గుర్తించి ఈ పదవి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దత్తాత్రేయ, ఇంద్రసేనారెడ్డి, కిషన్‌రెడ్డి, చింతా సాంబమూర్తి, మనోహర్‌రెడ్డి, పివి శ్యాంసుందర్‌రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పూలే జయంతిని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాన్ విల్సన్

మునగాల,జనవరి02 మనంన్యూస్ : మాన్య శ్రీ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని మంగళవారం నాడు మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో చింత జాన్‌విల్సన్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ చరిత్రలో అణగారిన వర్గాల మహిళలకు,విద్యాబోదన చేసిన మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలని సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యల్ శ్రీనివాస్,జిల్లా నాయకులు కొత్త పల్లి అంజయ్య, నాగరాజు,యం రమేష్, వీరయ్య, మచ్చ జానయ్య,యల్ పాపయ్య, శ్రీను,యల్ అర్జున్,యల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



చెక్కులను పంపిణీ చేస్తున్న రజాక్

మద్దిరాల, జనవరి02మనం న్యూస్:ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మొదటి విడుతగా రూ. 6వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మల మూత్ర విసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పసినోద్దీన్, సర్పంచ్ రాంపాక మంజులసైదులు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లునిర్మించుకోవాలి



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మొగులయ్య

రామన్నపేట, జనవరి 2 మనంన్యూస్: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ గ్రామంలో 100శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఆదర్శ గ్రామంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్‌డీ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఈవో సుభద్ర జ్యోతి, సిబ్బంది ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసి రూ.2లక్షల చోరీ


బాధితుడు నర్సయ్య

నూతనకల్, జనవరి 2, మనంన్యూస్ః రోడ్డు పక్కన నిలబడిన వ్యక్తిని నమ్మించి మోటర్ సైకిల్‌పై కూర్చోపెట్టుకొని కొంది దూరం వెళ్లిన తర్వాత మోసం చేసి రూ.2లక్షల నగదును అపహరించిన సంఘటన మండలకేంద్రంలో మంగవారం చోటుచేసుకుంది. సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లింగం తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని పోలుమళ్ల గ్రామానికి చెందిన తొనుకునూరి నర్సయ్యగౌడ్ గ్రామంలో ఒక వ్యక్తి వద్ద రూ.2లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆయన మనుమడు సూర్యాపేటలో ఇళ్ల నిర్మాణం చేస్తుండగా అతనికి ఇచ్చేందుకు పోలుమళ్ల స్టేజి నుండి ఆటోలో నూతనకల్ కు చేరుకున్నాడు. బస్సులు ఆపకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ఆయనను గమనించిన గుర్తుతెలియని వ్యక్తి మోటర్ సైకిల్‌పై దగ్గరకు వచ్చి అతన్ని నమ్మించి మోటర్ సైకిల్‌పై గుండ్లసింగారం వద్దకు వెళ్లిన కల్లు తాగేందుకని దారి మళ్లించాడు. కంపచెట్లల్లోకి వెళ్లిన తర్వాత తునుకునూరి నర్సయ్యను కిందపడేసి కొట్టి అతని వద్ద ఉన్న రూ. 2లక్షలను తీసుకొని మోటర్ సైకిల్‌పై పరారి అయినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపిన తర్వాత నింధితున్ని పట్టుకుంటామన్నారు.

హోంగార్డ్ బాలునాయక్ మొదటి వర్ధంతి



నాగార్జునసాగర్ (ఫైలాన్ కాలని), జనవరి 2 మనం న్యూస్: నాగార్జునసాగర్ తిరుమలగిరి మండల కేంద్రంలోని జెమ్మనకోట తండాకు చెందిన రమావత్ బాలునాయక్ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని పెద్దవూర , తిరుమలగిరి ఎస్ఐ శ్రీనివాస్ నాయక్, కురుమయ్యలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గత సంవత్సరం జనవరి 2వ తేదిన విధి నిర్వహణలో హిల్‌కాలని నెల్లికల్ డౌన్‌లో జరిగిన ప్రమాదం గురించి అందరికి తెలిసిందే. అందులో భాగంగానే బాలునాయక్ కుటుంబాన్ని ఎస్ఐ శ్రీనివాస్ నాయక్, కురుమయ్యలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు అబ్దుల్లా, శ్రీనునాయక్, హుస్సేన్, సోమ్లా, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

నార్కట్‌పల్లి, జనవరి 2 మనం న్యూస్:నార్కట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లుంల గ్రామానికి చెందిన దామెర లక్ష్మమ్మ (32), భర్త దామరె వెంకన్నతో 16 సంవత్సరాల ముందు వివాహం జరిగింది. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. గత 6 సంవత్సరాల నుండి వెంకన్న తాగుడుకు బానిస అయి ఏమీ పనిచేయకుండా కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరుగుతుండటంతో లక్ష్మమ్మ కూల పని చేసి పిల్లలను పోషించుకునేది. భర్త ప్రవర్తనను మార్చుకోవాలని అడిగినందున సోమవారం ఇద్దరి మధ్య గొడువ జరిగింది. ఈ విషయంలో లక్ష్మమ్మ మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసింది. చుట్టుపక్కల వారు చూసి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. మృతిరాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోవర్దన్ తెలిపారు.

ముత్యాలమ్మ దేవాలయం నూతన కార్యవర్గం ఎన్నిక

నాగార్జునసాగర్ (హిల్ కాలని), జనవరి 2 మనం న్యూస్:శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ (డౌన్‌పార్క్) ఆలయ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఈ కార్యవర్గం ఎన్నుకోవటకు ఎలక్షన్ అధికారిగా తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధ్యక్షులు జానపాటి రాములు, ఐక్య కార్యచరణ మాజీ అధ్యక్షులు రమేష్, ఎల్.దేశనాయక్ వ్యవహరించారు. వీరి సమక్షంలో నూతన కార్యవర్గం ఎన్నుకోబడినట్లుగా గత సంవత్సరం అధ్యక్షులు తెలిపారు. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా వి.నర్సింగ్‌రావు, అధ్యక్షులు కారంపుడి విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సుదీర్‌కుమార్, కోశాధికారిగి గండు శ్యాం, కార్యదర్శులు, వీరయ్య, జయబాబు, ముఖ్య కార్యద ర్శులు మంద సంజీవ్, టి.మోహన్, ఆర్గనైజర్ సెక్రటరీ కాంపల్లి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా సూర్యాపేట జిల్లా ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

భానుపురి, జనవరి 2, మనంన్యూస్ః ట్రాస్మా సూర్యాపేట జిల్లా ఆత్మీయ సమ్మేళనం మంగవారం జిల్లాకేంద్రంలోని జివివి పంక్షన్ హాల్‌లో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅథిధిగా రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రావాల్సి ఉండగా ఆయన అనివార్య కారణాల వల్ల రాకపోవడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి విద్యపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల వారు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో టీచర్లుగా పనిచేస్తున్న వారు పని వత్తిడి, ఎక్కువ శ్రమించడం సర్వసాధారణమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రైవేట్ విద్యాసంస్థల వారు ఎంతో కృషిచేస్తారని అయితే పని వత్తిడి ఎక్కువ కావడంతో మానసికతకు గురై ఆరోగ్యం క్షిణించడం వంటివి జరుగుతుంటాయన్నారు. దురదృష్టివ శాత్తు ఒక వేళ మృతిచెందితే అలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3లక్షల ఆర్ధిక సహాయం ఇవ్వాలి, తమ సంఘం నుండి రూ.1లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వపై తమకు ఎంతో నమ్మకం ఉందని తమ సమస్యలను పరిష్కరిస్తారని ఈ సభకు మంత్రి హాజరుకాకపోవడం ఎంతో బాధకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మారం లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు పులుసు వెంకటేశ్వర్లు, ఇతర సభ్యులు ప్రకాశ్‌రెడ్డి(సిటిటాలెంట్), రమేష్, సాయికృష్ణ, సత్యంబాబు, శ్రీనివాస్, శెనగాని నరేందర్‌గౌడ్, మల్లు సుఖవీర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి

రఘువీరారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు


శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నాగార్జునసాగర్ (హిల్ కాలని), జనవరి 2 మనం న్యూస్:ప్రతి పక్ష నాయకుడు కుందూరు జానరెడ్డి కుమారుడు యువనేత, ప్రజల మనిషి కుందూరు రఘువీరారెడ్డి పుట్టి న రోజు వేడుకలు హైద్రాబాద్‌లోని తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ రాబోయే కాలంలో యువనేత ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాటుపడాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పుష్పగిచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షులు, ప్రజా బందు భగవాన్ నాయక్, కురాకుల రవియాదవ్, సైదులు, కామేశ్వర నాయుడు సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం


తుంగబాబును సన్మానిస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

రామన్నపేట, జనవరి 2 మనంన్యూస్: మండల కేంద్రంలో టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ బాబును టీఆర్‌ఎస్వీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చినపాక రమేష్, నాయకులు ఉపేదర్, హరి, మల్లేష్, సుందర్, బండారపు విక్రం, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ గుర్తింపు కార్డులు పంపిణీ

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ ః హుజూర్‌నగర్ మండల పరిధిలోని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్‌కు మంగళవారం పట్టణంలోని టౌన్‌హల్‌లో జరిగిన సమావే శంలో గుర్తింపు కార్డులను హుజూర్‌నగర్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్‌కు ప్రభుత్వపరంగా సబ్సిడి లోన్లు, డబుల్‌బెడ్‌రూమ్స్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహేష్, మండల అధ్యక్షులు శీలం నాగరాజు, సైదా, శ్రీను, కృష్ణ, రాము, అనిల్, శ్రీను, హరి, స్వామి, బాను, భాస్కర్, మురళీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ చైర్మన్‌గా పదవీ బాధ్యత

హుజూర్‌నగర్, జనవరి2 మనం న్యూస్ ః హుజూర్‌నగర్ పట్టణంలోని స్థానిక శ్రీవేణుగోపాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో చైర్మన్‌గా శ్రీ సంపన్ ముడుంబై రంగాచార్యులు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్ట డం జరిగింది. ఈ కార్యక్రమంను ఈఓ కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, అర్చకులు, భక్త మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డివో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

చివ్వెంల, జనవరి 2, మనంన్యూస్ : మండలకేంద్రంలోని డిఆర్‌డివో కార్యాల యంలో డిఆర్‌డివో పిడి కిరణ్‌కుమార్ కేక్‌కట్‌చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేటలో నీటిసరఫరాకు అంతరాయం

భానుపురి, జనవరి 2, మనంన్యూస్ : పంపు హౌజ్ వద్ద జరిగిన పంపు లికేజి కావడంతో పట్టణంలో నీటి సమస్య ఏర్పడిందని పట్టణ వాసులు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది వెంటనే పైపు లైన్‌ను రిపేరుచేసి పట్టణ వాసుల నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఘనంగా రఘువీర్ పుట్టిన రోజు వేడుకలు



నిడమనూరు,జనవరి 2 మనంన్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యంమని కాంగ్రెస్ యువజన నాయకులు యడవెల్లి వల్లబ్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుమారుడు రఘువీర్ జన్మదిన వేడుకలను కార్యకర్తల నడుమ ఆయన కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయో ఎన్నికల్లో రఘువీరు నాయకత్వం యూత్ మరింత హుత్సహంతో పాల్గొని కాంగ్రెస్ పార్టీని అత్యదిక మోజర్టీతో గెలుపొందిచాలని అందుకు యువత పట్టుదలతో కృషి చేయలని పిలుపునిచ్చారు.ఏఐసీసీ అధ్యక్షులు రాహులు గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ రఘువీర్ చేపడుతున్నట్టు వంటి కార్యక్రమాలకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి నర్సింహ్మా,మండల యూత్ అధ్యక్షులు పగిళ్ళ శివ,మండల కాంగ్రెస్ అద్యక్షులు ఉన్నం చిన్న వీరయ్యా,సర్పంచ్ రుద్రక్షి ముత్త య్యా,అంకతి సత్యం, కుందూరు లక్ష్మరెడ్డి,నల్లబోతు వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకటరమణ,వెంకటయ్యా,ప్రభకర్,పగిళ్ల నాగయ్యా,రావుల కరుణాకర్, అనీల్ కుమార్,కోటి సాయి,శివ,సెధైలు తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో

హాలియా, జనవరి 2, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రతి పక్షనేత కుందురూ జానా రెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం అనుముల మండల కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రఘువీర్ యూత్ అధ్యక్షుడు తక్కేళ్ళపల్లి సైదయ్య ఆధ్వర్యంలో జరిగిన జరిగిన వేడుకలను గౌరవ అధ్యక్షుడుగా చంద్రారెడ్డి, ముఖ్య అతిధిగా మండల పార్టి అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి హజరై కేక్ కట్ చేశారు. పార్టి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ఆధిక సంఖ్యలో హజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవెశ్య సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి వాసులు, జూపల్లి శ్రీనివాస్, ఎం. జంగయ్య, ముత్యాలు, పోదిల కృష్ణ, పాంపాటి శ్రీను, సీంగారపు నాగేష్, బోడ్డుపల్లి మురళి, ప్రసాద్ నాయక్, శ్రీధర్, సైదులు, నసీరుద్దిన్, కోండలు ముధిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌కి జన్మదిన శుబాకాంక్షలు తెలిపిన

జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దినేష్ నాయక్

సాగార్జున సాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందురూ జానా రెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాదులోని తన నివాస గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్,రాములు, సతీష్ గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.



1ఎ) నివాస గృహంలో శుభాకాంక్షలు తెలుపుతున్న హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్

ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయాలి



వీడియో కాన్పరెన్సులో మాట్లాడుతున్న చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



వీడియో కాన్పరెన్సులో పాల్గొన్న అధికారులు

● రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌సెక్రటరీ ఎస్పీసింగ్

నల్లగొండ/మనం ప్రతినిధి: పాజ్రెక్టులకు అవసరమున్న నిధుల వివరాలను అధికారులతో సమీక్షించిన రాష్ట్రంలో చేపడుతున్న వివిధ భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు మార్చి 31 వరకు అవసరమున్న నిధుల వివరాలను జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, చీఫ్ ఇంజనీర్లు, ఎక్సికూటీవ్ ఇంజరీర్లు, ఎస్‌డీసీలు, పీఏ టు స్పెషల్ కలెక్టర్లు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట ప్రభుత్వ చీప్‌సెక్రటరీ ఎస్పీసింగ్ సమీక్షించారు. మంగళవారం హైదరాబాద్ నుండి వివిధ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఈఈలు, జేసీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందనీ, ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం చేయాలని అందుకుగాను మార్చి 31 వరకు వివిధ జిల్లాలకు అవసరమయ్యే నిధుల వివరాలను ఆయన సేకరించారు. ఇప్పటి వరకు మంజూరీ నిధులకు యుటిలెజైషన్ సర్టిఫికెట్లు అన్ని జిల్లాల నుండి రావలసివున్నదని అది వెంటనే పంపించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు, ఎఎల్‌బీసీ పనులకు గాను ఈ మార్చి 31 వరకు 288 కోట్లు అవసరం ఉన్నట్లు దానికి సంబంధించిన వివరాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు మంజూరీ చేయబడిన నిధులకు యూటిలెజైషన్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎఎల్‌బీసీ ఎస్సీ అమీద్ ఖాన్, డిండి లిఫ్టు ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వర్లు, డీఆర్ఓ ఖిమ్యానాయక్, నల్లగొండ ఆర్‌డీఓ ఇ.వెంకటాచారి, దేవరకొండ ఆర్‌డీఓ లింగ్యానాయక్, ఎస్‌డీసీలు గోపాల్, చంద్రశేఖర్, వివిధ ప్రాజెక్టుల ఎస్సీలు, ఈఈలు, డీఈలు, జిల్లా కలెక్టర్ ఏఓ మోతీలాల్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి జగదీష్‌రెడ్డి...

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు

నల్లగొండ/మనం ప్రతినిధి : నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హైద్రాబాద్‌లో ప్రగతి భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అభివృద్ధికి నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి మరింత సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ 24 గంటలు వ్యవసాయానికి కరెంట్ ఉచితం ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు దన్యవాదాలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, శాసన మండలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, రవీంద్రకుమార్, వేముల విరేశం, గాదరి కిషోర్‌కుమార్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పూల రవీందర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నల్లగొండ, మిర్యాలగూడ, కొదాడ నియోజక వర్గాల టీఆర్ఎస్ ఇన్‌చార్జీలు కంచర్ల భూపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కె.శశిధర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, నంద్యాల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి జగదీష్‌రెడ్డి, నాయకులు